
నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం
శుక్రవారం
2-2-2024
పేజీలు7



# 10న విశాఖకు ముఖ్యమంత్రి జగన్

## ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీల ముగింపు కార్యక్రమానికి హాజరు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 1 మేజర్‌న్యూస్:** ఆడుదాం-ఆంధ్రా రాష్ట్ర స్థాయి క్రీడలు ఫిబ్రవరి ఆరు నుంచి పదో తేదీ వరకు విశాఖ వేదికగా నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.మల్లికార్జున తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈనెల 6న ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఆడుదాం-ఆంధ్రా పోటీలు ప్రారంభమవుతాయని, పదో తేదీన వైఎస్సార్ క్రికెట్ స్టేడియంలో జరిగే ముగింపు కార్యక్రమానికి సీఎం వైఎస్ జగన్ ముఖ్య అతిథిగా హాజరువుతాన్నారు. ఆంధ్రప్రదే శ్‌లో మొత్తం 26 జిల్లాల నుంచి క్రీడాకారులు విశాఖ వస్తారని, ఒక్కో జిల్లా నుంచి 130 నుంచి 150 మంది వరకు క్రీడాకారులు పాల్గొంటారని చెప్పారు. ఇందుకోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

**త్వరలో పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు**

జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏ సంయుక్త నిర్వహణలో త్వరియులో రూ.1,500 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలు సీఎం జగన్ చేతుల మీదుగా జరుగుతాయని కలెక్టర్ వివరించారు. ఇప్పుటికే అనేక పనులు పూర్తయ్యా యని చెప్పారు. వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో వైజాగ్ స్కై గ్లాస్ బ్రిడ్జి, సైక్లింగ్ వంటి అభివృద్ధి పనులు చేపడుతున్నామని, వీటికి టెండర్లు కూడా పిలిచా మన్నారు. త్వరలో సీఎం చేతుల మీదుగా వీటికి శంకుస్థాపనలు జరుగుతాయియున్నారు. సార్వత్రిక ఎన్నికల కోసం జిల్లాలో ఏర్పాట్లు చేస్తున్నామని, ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాకు 14 వేల మంది సిబ్బంది హాజరవుతారని కలెక్టర్ వివరించారు.

## ప్రశాంతంగా ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణ

### నాలుగు రోజులపాటు అభిప్రాయాలు వ్యక్తం చేసినవారు 62 మంది




**విశాఖపట్నం, ఫిబ్రవరి 01, మేజర్‌న్యూస్:** విశాఖప ట్నంలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో నాలుగు రోజులపాటు విద్యుత్ చార్జీలకు సంబంధించి విద్యుత్ సంస్థల ప్రతిపాదనలపై ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సి.వి. నాగార్జునరెడ్డి అధ్యక్షతన మిగతా 2లో

## వైజాగ్ టెస్టుకు భారీ ఏర్పాట్లు..



**విశాఖపట్నం, ఫిబ్రవరి 1 మేజర్‌న్యూస్:** పీఎంపాలెంలోని వైఎస్ రాజశేఖరరెడ్డి ఏసీఏ-వీడీసీఏ స్టేడియం ముచ్చటగా మూడో టెస్ట్ మ్యాచ్ ఆతిథ్యమిచ్చేందుకు సిద్ధమైంది. ఇక్కడ తొలిసారిగా ఇంగ్లండ్ జట్టు టెస్ట్ మ్యాచ్ ఆడగా.. మరోసారి ఆడేందుకు ఆ దేశ జట్టు వచ్చింది. ఆతిథ్య జట్టుకు అచ్చొచ్చిన స్టేడియంగా పేరొందిన ఈ స్టేడియంలో 2016లో ఇంగ్లండ్‌తో, 2019లో దక్షిణాఫ్రికాతో ఆడి విజయాలను సొంతం చేసుకుంది.ఆయా సిరీస్‌ల్లో తొలి విజయాలతో చక్కటి ఆరంభాన్ని వైఎస్సార్ స్టేడి యం ఇచ్చింది. కాగా.. ఇంగ్లండ్ మ్యాచ్ అనగానే ఆ దేశం నుంచి మ్యాచ్‌ను తిలకించేందుకు భారీగా అభిమానులు తరలివస్తారు. టూ టైర్ సిటింగ్ ఏర్పాట్లు ఉన్న స్టేడియంలో సౌత్, నార్త్ మిగతా 2లో

## విశాఖలో పెరగనున్న

# విమాన సర్వీసులు!

మార్చి తర్వాత మరిన్ని సర్వీసులు
ఏప్రిల్ నుంచి
థాయ్‌ల్యాండ్‌కు సర్వీసులు

### అభివృద్ధి పనుల్ని వివరించిన ఎయిర్‌పోర్ట్ సభ్యులు, ట్రావెల్స్ అసోసియేషన్ సంఘం

(సూర్య ప్రతినిధి-విశాఖపట్నం)

విశాఖ నుంచి విమాన సర్వీసులు మరిన్ని పెరగనున్నాయి. దేశంలోని ఏడు ఎయిర్‌పోర్ట్‌ల తరహాలో ఏప్రిల్ నుంచి విశాఖ అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్‌లో కూడా 'డిజియాత్ర' (పేపర్ లెస్) సర్వీసులు ప్రారంభం కానున్నాయి. ఏపీలోనే నంబర్-1గా ఉన్న విశాఖ విమానాశ్రయంలో త్వరలో మరిన్ని సేవలు ఆరంభం కానున్నట్టు ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్, ఏపీ ఎయిర్ ట్రావెలర్స్ అసోసియేషన్, టూర్స్/ట్రావెల్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ ప్రతినిధులు వెల్లడిరచారు. విశాఖలోని ఓ హెూటల్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.



**ఏప్రిల్ 9నుంచి థాయ్‌ల్యాండ్ సర్వీస్**

ఏప్రిల్ 9నుంచి ఎయిర్ ఏషియా విమానయాన సంస్థ వారంలో ప్రతి మంగళ, గురు, శనివారాల్లో థాయ్‌ల్యాండ్‌కు విమాన మిగతా 2లో

## మిలాన్‌కు తీరప్రాంతం

# సుందరీకరణ



**విశాఖపట్నం, ఫిబ్రవరి 01, మేజర్‌న్యూస్:** నగరంలో మిలాన్-2024 నిర్వహిస్తున్న సందర్భంగా బీచ్ తీర ప్రాంతాన్ని సుందరీకరించాలని జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. మిలాన్%--%2024 ఈ నెల 19 నుంచి 27 వరకు ఆర్కేబీచ్ విశ్వప్రియ ఫంక్షన్ హాల్‌కు ఎదురుగా జరుగుతున్నందున ఆ ప్రాంతాన్ని బుధవారం నేవల్ అధికారి కెప్టెన్ దివాకర్, నేవల్ కోస్టల్ బ్యాటరీ ఆఫీసర్ ఇన్‌చార్జ్ మనోజ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మిలాన్‌లో పాల్గొనేందుకు సుమారు 50 దేశాల నుంచి అతిథులకు నగరానికి వస్తున్నందున తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఆర్కేబీచ్ రోడ్డులో అవసరమైన చోట్ల రోడ్ల మరమ్మతులు, గోడలకు, ఎలక్ట్రికల్ స్తంభాలకు పెయింటింగ్, పనిచేయని సీసీ కెమెరాలకు మరమ్మతులు, విద్యుత్ లైట్లు, బీటీ రోడ్లలో జీబ్రా క్రాసింగ్ మార్కింగ్, పార్కింగ్ కోసం రోడ్డు మ్యాపింగ్ తదితర ఏర్పాట్లు మిగతా 2లో

# విశాఖ రైల్వే జోన్ డీపీఆర్ సిద్ధం

## ఏపీ ప్రభుత్వం భూమి ఇవ్వలేదు: రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్






(సూర్య ప్రతినిధి-విశాఖపట్నం)

విశాఖపట్నం రైల్వే జోన్ ఏర్పాటుకు 53 ఎకరాల భూమిని కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఇప్పటికే అడిగామని, అయితే ప్రభుత్వం ఇంకా అప్ప గించలేదని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పా రు. జోన్ ఏర్పాటుకు డీపీఆర్ సిద్ధమైందని, భూమి ఇస్తే పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావే శంలో ఆయన మాట్లాడుతూ భాజపా అధికారంలోకి రాకముందు 2009 నుంచి 2014 వరకు ఉమ్మడి ఏపీలో రైల్వే అభివృద్ధికి రూ.886 కోట్ల నిధులు ఇవ్వగా, ప్రస్తుత బడ్జెట్లో ఒక్క ఏపీకే రూ.9,138 కోట్లు (2024) కేటాయించామని తెలిపారు. ఆంధ్రాలో ఏడాదికి 240 కి.మీ. మేర నూతన ట్రాక్ పనులు జరుగుతున్నాయని చెప్పారు. 98 శాతం లైన్ల విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయన్నారు.

**తెలంగాణకు రూ.5,071 కోట్లు**

తెలంగాణలో రైల్వేల కోసం రూ.5,071 కోట్లు కేటాయించినట్లు అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో వంద శాతం విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయన్నారు.

గత పదేళ్లలో వివిధ చోట్ల 414 ఫ్లైఓవర్లు, అండర్ పాసేజ్‌లు నిర్మించినట్లు తెలిపారు. రైల్వేపై రాష్ట్రంలో పెట్టుబడులు గణనీయంగా పెరిగాయన్నారు. ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసినట్లు గుర్తు చేసిన ఆయన.. పనులు జరుగుతున్నట్లు చెప్పారు.

## 'స్వచ్ఛ భారత్'లో విశాఖ పోర్టుకు తొలి స్థానం

### లకేంద్ర పోర్టు, నౌక, జల రవాణా మంత్రిత్వ శాఖలో మూడో స్థానం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 01, మేజర్‌న్యూస్:** విశాఖ పోర్టుకు మరో గౌరవం దక్కింది. స్వచ్ఛభారత్ నిర్వాహణలో దేశంలోనే తొలి స్థానం దక్కించుకుంది. అంతేకాకుండా కేంద్ర పోర్టులు, నౌక, జల రవాణా మంత్రిత్వశాఖలోనూ మూడో స్థానానికి ఎగబాకిందని అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. స్వచ్ఛతా పక్వాడలో విశాఖ పోర్టు మూడో స్థానం, మేజర్ పోర్టుల్లో ఏకైక పోర్టుగా కూడా ఈ పోర్టు అవార్డును అందుకుంది. న్యూఢల్లీలో గురువారం నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శర్బానంద సోనోవాల్ చేతుల మీదుగా పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు ఈ అవార్డును అందుకున్నారు. ఆ సమయంలో పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్, చీఫ్ ఇంజినీర్ (ఇన్‌చార్జి) హరియా కూడా ఆయన వెంట ఉన్నారు.

**ఇదీ కొలమానం**

స్వచ్ఛత పక్వాడా కార్యక్రమంలో భాగంగా కేంద్ర పోర్టులు, నౌక, జల రవాణా మంత్రిత్వ శాఖ కొన్ని సూచనల్ని అమలు చేయాలని నిర్ధేంచింది. ముఖ్యంగా పాఠశాలల, గ్రామాల దత్తత, సమూహాలకు నీటి శుద్ధి, పరిశుభ్రత, స్వచ్ఛత, ఆడిట్ నిర్వహణ, స్వచ్ఛతా అభియాన్‌లో భాగంగా సరికొత్తగా నూతన పనులు, వివిధ కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాల్ని కేంద్రం పరిగణలోకి తీసుకుంది. అన్ని మేజర్ పోర్టుల్లోనూ స్వచ్ఛతా పక్వాడా అమలు తీరును పరిశీలించేందుకు కేంద్రం బృందాల్ని కూడా ఏర్పాటు చేసింది. వీటిలో ఒక బృందం విశాఖ పోర్టులో గత మే 2023లో పర్యటించి కేంద్రానికి ఓ నివేదిక అందజేసింది. ఈ పోర్టు స్వచ్ఛతా యాక్షన్ ప్లాన్ రూపొందించి వివిధ కార్యక్రమాల్ని అమలు చేసినట్టు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. వీటిలో డాక్ ఏరియా పరిశుభ్రత, షెడ్స్ మరమ్మతులు, నిరుపయోగంగా, అపరిష్కృతంగా ఉన్న వస్తువుల్ని డిస్పోజ్ చేయడం, అన్ని బోర్డులు, దిక్సూచీలకు ఒకే విధమైన రంగుల విధానాన్ని అమలు చేయడం, పోర్టు రహదారుల మరమ్మతులు, శుభ్రపరచడం, టాయిలెట్ల ఆధునీకరణ, డస్ట్ బిన్ల ఏర్పాటు, పరిశుభ్రతలో చేయదగిన/చేయకూడని పనులకు సంబంధించి సందేశాలతో కూడిన బోర్డుల ఏర్పాటు, డ్రెయినేజీ, వర్షపు నీటి నిర్వహణ, మరమ్మతులు, బహిరంగ ప్రదేశాల్లో మొక్కలు నాటడం, పరిశుభ్ర వాతావరణాన్ని కల్పించేందుకు పోర్టు సిబ్బందికి నిరంతరం శిక్షణ వంటి కార్యక్రమాల్ని కేంద్రం పరిగణలోకి తీసుకుంది. విశాఖ పోర్టుకు అవార్డులు రావడంపై పోర్టు సిబ్బందిని చైర్మన్ ప్రత్యేకంగా అభినందించారు

## సీఎం జగన్ విశాఖ ద్రోహి

### ఇక్కడి నుంచే వైకాపా పతనం మొదలు: గంటా



**విశాఖపట్నం, ఫిబ్రవరి 01, మేజర్‌న్యూస్:** రైల్వే జోన్ కోసం 53 ఎకరాల భూమి కేటాయించకుండా.. సీఎం జగన్ విశాఖ ద్రోహిగా మిగిలిపోయారని మాజీ మంత్రి, తెదేపా సీనియర్ నేత గంటా శ్రీనివాసరావు విమర్శించారు. వైకాపా విముక్త ప్రాంతంగా చేసుకునేందుకు ఇప్పటికే నగరవాసులు సిద్ధమయ్యారన్నారు. కబ్జాల గుప్పిట్లో విశాఖ భూమాతను బందీని చేశారంటూ మిగతా 2లో

## బదిలీ వేల అదరాబాదురా

# నియామకాలు ఎందుకు

### పాలకుల చేతివాటంపై అనుమానాలు-మున్సిపల్ అక్రమాలపై పూర్తి విచారణ చేపట్టాలి

### టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బోనాల విజయ్ చంద్ర డిమాండ్

**పార్వతీపురం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** ఇటీవల బదిలీపై వెళ్లిన మున్సిపల్ కమిషనర్ రామప్పలనాయుడు కమిషనర్ ఆ కలెక్షన్ ఏజెంటా అంటూ తెలుగుదేశం పార్టీ పార్వతిపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బోనాల విజయ్ చంద్ర అనుమానం వ్యక్తం చేశారు. బదిలీపై వెళ్తూ హైదరాబాదు లాగా ఇప్పటి ముప్పడిగా అవుట్సోర్సింగ్ ఉద్యోగాల నియమకాలు చేపట్టి ఎన్ని లక్షల వెనకేసుకున్నారని దాని వెనుక ప్రజాప్రతినిధుల పూర్తి ప్రమేయం ఉందని పాలకుల దిశా నిర్దేశం మేరకే కమిషనర్ పదవీకాలం అంతా పార్వతీపురం మున్సిపాలిటీలో కొనసాగిందని తీవ్ర ఆరోపణలు చేశారు. గురువారం ఉదయం పార్టీ కార్యాలయంలో జనసేన తెలుగుదేశం నాయకులతో కలిసి అత్యవసరంగా విలేకరుల మిగతా 2లో



## 12 వ వార్డులో తప్పుడు

# సర్వేనెంబర్‌తో అక్రమనిర్మాణం

- జీవీఎంసీ నిధులకు గండి - అదనపు అంతస్తుకు ఏర్పాటు
- చక్రం తిప్పుతున్న సచివాలయం సెక్రెటరీ


2 లో

## ఊగిసలాటలో

# తెలుగుదేశం పార్టీ క్యాడర్

### బగ్గు రమణ మూర్తా, శ్రీనివాసుడా !

- స్పష్టత ఇవ్వని అధిష్టానం
- సందిగ్ధంలో ద్వితీయ శ్రేణి నాయకత్వం
- అధినేత ఆదేశాలకు ఎదురుచూపులు



**నరసన్నపే, జనవరి 31, మేజర్‌న్యూస్ :** నరసన్నపేట తెలుగుదేశం అభ్యర్థి ఎంపికపై సందిగ్ధత నెలకొంది. తెలుగుదేశం ఇన్చార్జిగా కొనసాగుతున్న మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి. 2019 ఎన్నికల అనంతరం తెలుగుదేశం పార్టీ శ్రేణులను ఏకం చేస్తూ, పార్టీ ఆదేశించిన అన్ని మిగతా 2లో

# అక్కిరెడ్డిపాలెంలో ఆక్రమణలు తొలగింపు

### స్పందన ఫిర్యాదులపై కదిలిన రెవెన్యూ యంత్రాంగం

### అనుమతులు లేకుండా నిర్మించిన పలు ఇళ్ళు, షెడ్లు తొలగింపు

**అనకాపల్లి, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** అనకాపల్లి మండలంలోని అక్కిరెడ్డిపాలెం గ్రామ పరిధిలోని తారక రామ కాలనీ లేఅవుట్ ను ఆనుకొని అనధికారకంగా నిర్మించిన ఇళ్ళు, షెడ్లును మండల తహశీల్దార్ గంగాధర్, ట్రైనీ డీఎస్పీ భవ్య శ్రీ, రూరల్ సీఐ రవికుమార్, ఎస్ఐ తేజేశ్వరారావు అద్వర్యంలో తొలగింపు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. రెండు జేసీబీలు, మండల రెవెన్యూ, పోలీసు సిబ్బంది సుమారు 50 మంది వరకు హాజరై ఆక్రమణలు తొలగించారు. మారేడుపూడి రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 353 లోని సుమారు 200 ఎకరాల బంజరు, కొండ పోరంబోకు భూమి ఉంది. కొండని కొందరు రాయి క్వారీగా తవ్వి చాలా వరకు భూమిని చదును చేయడంతో ఈ భూముల్లో కొందరు వ్యక్తులు అనధికారికంగా ఇళ్లులు, షెడ్లు నిర్మిస్తున్నారని ఇటీవల జిల్లా కలెక్టర్ కు స్పందన కార్యక్రమంలో పలు ఫిర్యాదులు అందాయి. కాగా సదరు ఆక్రమణలు తొలగించాలని ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు మండల రెవెన్యూ సిబ్బంది, పోలీసుల సహాయంతో పలు ఆక్రమణలను తొలగించారు. కాగా మొత్తం ఆక్రమణలు సుమారు 40 మేరకు ఉన్నప్పటికీ ఉద్దేశ్యపూర్వకంగా అధికార పార్టీ కార్యకర్తల షెడ్లు వదిలేసి కేవలం







# ప్రశాంతంగా ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణ

(మొదటి పేజీ తరువాయి)

సభ్యులు పివిఆర్ రెడ్డి, ఠాకూర్ రామసింగ్ లతో కలిసి నిర్వహించిన బహిరంగ ప్రజాభిప్రాయసేకరణ గురువారంతో ముగిసింది. బహుళ వార్షిక కాల వ్యవధి 2024 నుంచి 2029 నియంత్రణ కాలానికి ఏపీజెన్కో కు సంబంధించిన ఉత్పత్తి సంస్థల నుంచి విద్యుత్ కొనుగోళ్ళ ధరల ప్రతిపాదనలను ఏపీజెన్కో ఎండి కెవిఎన్ చక్రధరబాబు చదివి వినిపించారు. ఏపీజెన్కో సమర్పించిన నివేదికలపై ఎం వేణుగోపాలరావు, సిహెచ్ బాబూరావు, ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ అఫ్ కామర్స్ %ఒ% ఇండస్ట్రీ ఫెడరేషన్ ప్రతినిధులు, విద్యుత్ సంస్థల తరపున ఈపిడిసిఎల్ సిజిఎం డి సుమన్ కళ్యాణి మొదలైనవారు వ్యక్తం చేసిన అభిప్రాయాలకు ఏపీజెన్కో ఎండి కెవిఎన్ చక్రధరబాబు సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా జస్టిస్ సి.వి. నాగార్జునరెడ్డి మాట్లాడుతూ గృహ, వాణిజ్య, వ్యవసాయ, పారిశ్రామిక, వివిధ వర్గాలకు చెందిన వినియోగదారులుగాని, వారి ప్రతినిధులుగాని ఈ నాలుగు రోజులు రాష్ట్రవ్యాప్తంగా వివిధ సర్కిల్, డివిజన్ కార్యాలయాలతో పాటు వ్యక్తిగతంగా 62 మంది ప్రజాభిప్రాయసేకరణకు వర్చువల్ గా హాజరై పలు అంశాలపై సూచనలను, అభిప్రాయాలను, అభ్యంతరాలను తెలియచేసారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా సుమారు 80 కేంద్రాల నుంచి వర్చువల్ గా నిర్వహించడం వలన మారుమూల గ్రామాల నుంచి సైతం వ్యయప్రయాసలు లేకుండా ఎక్కువమంది తమ సమీప సర్కిల్, డివిజన్ కార్యాలయాల నుంచి పాల్గొని వారి అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి అవకాశం ఏర్పడిందన్నారు. అంతేకాకుండా సాంకేతిక సదుపాయం కలిగిన వినియోగదారులు వారి నివాసాలు / కార్యాలయాల నుంచే ప్రత్యక్షంగా మాట్లాడే సౌకర్యం కల్పించామన్నారు. ఈ నాలుగు రోజులు జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో చాలా మంది కమిషన్ పరిధిలో ఉన్న అంశాలను, లేని అంశాలను కూడా ప్రస్తావించారని, కమిషన్ పరిధిలో లేని వాటిని సంబంధిత అధికారులకు తగు చర్యలు తీసుకోమని సూచిస్తామని, కమిషన్ పరిధిలో ఉన్నవాటిని పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు

# వైజాగ్ టెస్టుకు భారీ ఏర్పాట్లు..

(మొదటి పేజీ తరువాయి)

బ్లాక్లో అభిమానులకు అనుమతిస్తున్నారు.విద్యార్థులు, క్రికెట్ క్లబ్ల తరపున ఆడే ఔత్సాహికులకు ఏసీఏ ఉచితంగానే టికెట్లను అందించే ఏర్పాట్లు చేసింది. ఇంగ్లండ్ అభిమానుల భద్రత, మ్యాచ్ నిర్వహణ, ఏర్పాట్లు, టికెట్ల విక్రయాలు తదితర అంశాలను ఎస్ఆర్ గోపీనాథ్రెడ్డి బుధవారం 'సాక్షి'కి వివరించారు. ఈ వివరాలు ఆయన మాటల్లోనే..

**ఇంగ్లండ్ అభిమానులకు ప్రత్యేక భద్రత**

వైఎస్సార్ స్టేడియంలో రెండో టెస్ట్ మ్యాచ్ వీక్షించేందుకు ఇంగ్లండ్ అభిమానులు ఏకంగా మూడు బాక్స్ల టికెట్లను కొనుగోలు చేశారు. వారి భద్రతకు బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్, నగర పోలీస్ కమిషనర్ రిక్కీ నిర్వహించి ఏర్పాట్లు సమీక్షించనున్నారు.వీరంతా వివిధ ప్రాంతాల్లో హోటళ్లను బుక్ చేసుకున్నారు. స్టేడియంలో వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశాం. ఎండను తట్టుకునేందుకు వీలుగా సన్స్క్రీన్ లోషన్ను వారి వెంట తెచ్చుకునేందుకు వెసులుబాటు కల్పించాం.

**మెరుగ్గా పారిశుధ్య నిర్వహణ**

స్టేడియంలో కొత్తగా కమోడ్లు ఏర్పాటు చేశాం. డ్రైనేజ్ను ఆధునికీకరించాం. మ్యాచ్ జరిగేప్పుడు పారిశుధ్య నిర్వహణ కోసం బెంగళూరుకు చెందిన ప్రముఖ సంస్థకు అప్పగించాం. ఇందుకోసం ఓ అప్లికేషన్ రూపొందించాం. స్టేడియంలో ఎప్పుడు, ఎక్కడ ఎలాంటి పరిశుభ్రత జరుగుతుందనే విషయాన్ని పర్యవేక్షిస్తాం. మ్యాట్స్, టైల్స్ తదితరాలను శుభ్రంగా ఉంచే ఏర్పాట్లు జరిగాయి.

**ఫోన్లో టికెట్ చూపిస్తే చాలు**

దేశంలోనే తొలిసారిగా డిజిటల్ టికెటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశాం. కొనుగోలు చేసిన టికెట్ ను ఫోన్లో చూపించి ప్రవేశం పొందవచ్చు. ఆన్లైన్లో బుక్ చేసుకున్న వారు టికెట్ కోసం స్టేడియానికి రావాల్సిన అవసరం లేదు. లైన్లో వేచి ఉండక్కర్లేదు. దీనివల్ల పేపర్ను సేవ్ చేయవచ్చు.ఇటీవల జరిగిన టీ–20 మ్యాచ్కు ఈ విధానాన్ని అమలు చేద్దామని భావించాం. అయితే ట్రయల్రన్ నిర్వహిస్తే బాగుంటుందని ఇప్పుడు అమలు చేస్తున్నాం. లోటుపాట్లు ఉంటే సవరించుకుని.. సక్సెస్ అయితే ఇక డిజిటల్ టికెటింగ్కే ప్రాధాన్యమిస్తాం.

**20 వేల టికెట్ల విక్రయం**

టెస్ట్ మ్యాచ్ను వీక్షించేందుకు ఆన్లైన్లో 15 వేల టికెట్లు, కౌంటర్ల ద్వారా 5వేల టికెట్లు అమ్ముడుపోయాయి. స్టేడియం వద్ద ఆట చివరి రోజు వరకు కౌంటర్ ద్వారా టికెట్లను విక్రయించనున్నాం. శని, ఆదివారాల్లో అధిక సంఖ్యలో అభిమానులు రావచ్చని అంచనా వేస్తున్నాం. అభిమానులు తమ వాహనాలను కల్యాణ్కుమార్ పార్కింగ్ లేఅవుట్, బీ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన స్థలంలో పార్కింగ్ చేసుకోవాలి. ఉచితంగా మబందారాలను అనుతిం చం. ఉదయం ఎనిమిది నుంచే స్టేడియంలోకి అనుమతిస్తాం. రోజుకు టికెట్ ధర కనీసం రూ.100 నుంచి గరిష్ట ధర రూ.500గా నిర్ణయించినట్లు గోపీనాథ్రెడ్డి వివరించారు.

# విశాఖలో పెరగనున్న విమాన సర్వీసులు!

(మొదటి పేజీ తరువాయి)

సర్వీసు నడపనుంది. ఎఫ్డీ–116సర్వీసు రాత్రి 10.05గంటలకు బ్యాంకాక్ చేరుకునేలా, విశాఖకు 11.20గంటలకు వచ్చేలా, 2.45గంటలకు సర్వీసు ఉండేలా అవకా శం కల్పిస్తోంది. అదే విధంగా ఎఫ్డీ–117 పేరిట బ్యాంకాక్ నుంచి 23.50గంటలకు బయల్దేరేలా, విశాఖకు 23.20 గంటలకు వచ్చేలా, తిరిగి 2.45గంటలకు సర్వీసుండేలా ఏర్పాట్లు చేపట్టింది. ఒకొక్కరికీ రూ.7999 టిక్కెట్ ధర నిర్ణయించింది. ఏడు కేజీల వరకు లగేజీ ఉచితం. రూ.2వేలు చెల్లిస్తే 20కేజీల వరకు పట్టుకు వెళ్లొచ్చు. కంబోడియా, చైనా, హాంగ్కాంగ్, ఇండోనేసియా, జపాన్, లావోస్, మాస్కో, ఫిలిప్పీన్స్, సింగపూర్, తైవాన్, వియత్నాం దేశాలకు ఈ సర్వీసు కనెక్టివిటీ ఉంటుంది.

**కౌలాలంపూర్కు మరో విమానం**

ఎయిర్ ఏషియా సంస్థ కౌలాలంపూర్కు ఏప్రిల్ 26నుంచి వారంలో ప్రతి బుధ, శుక్ర, ఆదివారాల్లో విమాన సర్వీసు నడపనుంది. ఏకే–83పేరిట కౌలాలంపూర్లో 20.30 గంటలకు బయల్దేరి రాత్రి 21.30గంటలకు చేరుకునేలా నిర్ణయించారు. అదే విధంగా ఏకే–82పేరిట విశాఖలో రాత్రి 10గంటలకు బయల్దేరి, తెల్లవారుజామున 4.20 గంటలకు చేరుకునేలా సర్వీసు ప్రారంభం కానుంది. రూ.7.999 టిక్కెట్ ధర నిర్ణయించారు. ఏడు కేజీల లగేజీ ఉచితం. 20కేజీల లగేజీకి రూ.2వేలు చెల్లించాలి. కాంబోడియా, చైనా, హాంగ్కాంగ్, ఇండోనేషియా, జపాన్, లావోస్, మాస్కో, ఫిలిప్పీన్స్, సింగపూర్, తైవాన్, వియత్నాం, ఆస్ట్రేలియా దేశాలకు కనెక్టివిటీ ఉంది. డిసెంబర్ వరకు వీసా ఫ్రీ ఉంటుందని ప్రతినిధులు తెలిపారు.

**అదనపు కౌంటర్లు**

త్వరలో విశాఖ విమానాశ్రయంలో 20నుంచి 30కౌంటర్లు అదనంగా ఏర్పాటు చేయనున్నట్టు ఓ.నరేష్ కుమార్ తెలిపారు. రన్వే పనులు పూర్తి కాగానే, 24%+%7సేవలందుతాయని, విమాన సర్వీసులు కూడా పెరగనున్నాయని, హైదరాబాద్, బెంగళూరు తరహాలోనే ఇన్లైన్ బ్యాగేజీ సౌకర్యం లభిస్తుందని, కార్గో సేవలు కూడా పెరగనున్నాయన్నారు. విశాఖలో విమానాల సంఖ్య పెరిగేందుకు కె.విజయ్ మోహన్ కృషి అమోఘమన్నారు. విజయ్ మోహన్ మాట్లాడుతూ 10చెకిన్ కౌంటర్లు పెరిగాయని, ఢిల్లీ, హైదరాబాద్, విజయవాడ, పూణె, కడప ప్రాంతాలకు సర్వీసులు పెరిగాయన్నారు. 2022లో 22లక్షల మంది ప్రయాణికులుంటే గతేడాదికి 28.9లక్షల మంది విశాఖ విమానాశ్రయం మీదుగా రాకపోకలు సాగించారన్నారు. కార్గో కొంత తగ్గినప్పటికీ భవిష్యత్తులో పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎయిర్పోర్ట్ ఇన్చార్జి డైరెక్టర్ రాజారాం, విమానయాన సంఘాల కార్యదర్శి డీఎస్ కుమార్ రాజా, డీఎస్ వర్మ, ధీరజ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మిలాన్కు తీరప్రాంతం సుందరీకరణ

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని చీఫ్ ఇంజనీర్లను ఆదేశించారు. పారిశుధ్య పనులు, బీచ్రోడ్డులో ఉన్న మరుగుదొడ్ల నిర్వహణతో పాటు మొబైల్ టాయ్లెట్స్ ఏర్పాటు చేయాలని అదనపు కమిషనర్, ప్రధాన వైద్యాధికారిని కమిషనర్ ఆదేశించారు. బీచ్రోడ్డులో అందమైన మొక్కలతో పాటు పచ్చదనాన్ని పెంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.రోడ్డు పనుల పరిశీలన : మిలాన్ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం కమిషనర్ గ్రీన్పార్క్ నుంచి సెవెన్హిల్స్ ఆసుపత్రి వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ, ఫుట్పాత్ పనులు పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఇందిరా ప్రియదర్శినీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కమిషనర్ పరిశీలించారు. 15 రోజుల్లోగా అన్ని పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పర్యటనలో ప్రధాన ఇంజనీరు రవికృష్ణంరాజు, పర్యవేక్షక ఇంజనీర్లు సత్యనారాయణరాజు, కేవీఎన్ రవి, అదనపు కమిషనర్లు డాక్టర్ వై శ్రీనివాసరావు, డాక్టర్ వి.సన్యాసిరావు, జోనల్ కమిషనర్లు విజయలక్ష్మి, శివప్రసాద్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్కుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్లు సంతోషి, రత్నాకర్రెడ్డి పాల్గొన్నారు.

# సీఎం జగన్ విశాఖ ద్రోహి

(మొదటి పేజీ తరువాయి)

ఎక్స్ (ట్విటర్) వేదికగా ధ్వజమెత్తారు."రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో విశాఖలో భూ దోపిడీకి పాల్పడ్డారు. రూ.లక్షల కోట్ల విలువైన వేల ఎకరాల భూములను మీరు, మీ సామంత రాజులు దోచుకున్నారు. కానీ, విశాఖ రైల్వే జోన్ కోసం స్థలం దొరకలేదా? విశాఖలో మీకు వీరవిధేయత ప్రదర్శించే అస్మదీయులకు కావాల్సినంత దోచి పెట్టేశారు. విలాసవంతమైన రాజభవనాల కోసం రూ.వందల కోట్లతో కట్టుకున్న రాజకోటకు మాత్రం భూమి దొరికింది. ఐదేళ్లలో మీరు, మీ నాయకులు విశాఖలో ఎంతెంత దాచుకున్నారో, దోచుకున్నారో లెక్కలతో సహా చెప్పడానికి మేం సిద్ధం" అన్నారు.

**విశాఖ నుంచే మీ పతనం ప్రారంభం..**

"విశాఖ రైల్వే జోన్ కోసం 53 ఎకరాల భూమి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగాం. ఏపీ ప్రభుత్వం ఇంకా భూమి అప్పగించలేదని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు.

రైల్వే జోన్ ఏర్పాటు కోసం డీపీఆర్ సిద్ధమైంది.. రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు భూమి ఇస్తే అప్పుడు పనులు మొదలుపెడతామని కేంద్ర మంత్రి స్పష్టంగా చెబుతున్నారు. విశాఖకు రైల్వే జోన్ రాకపోవడానికి కారణం మీరేనని కేంద్రం స్పష్టంగా చెబుతోంది. ఇప్పటికైనా కళ్లు తెరవండి జగన్. రైల్వే జోన్ అనేది ఉత్తరాంధ్ర ప్రజల మూడు దశాబ్దాల కల. మీరు మా మనోభావాలతో ఆడుకోవద్దు. విశాఖలో మీరు దోచుకోవడంపై పెట్టిన శ్రద్ధ అభివృద్ధిపై పెట్టి ఉంటే ఉత్తరాంధ్ర ప్రజల సుదీర్ఘ కల రైల్వే జోన్ ఎప్పుడో నెరవేరేది. జోన్ కోసం స్థలం కేటాయించకుండా, జోన్ రాకుండా ఉండడానికి కారణమైన మీరు వచ్చే ఎన్నికలకు సిద్ధమా? అని ఏ ముఖం పెట్టుకుని అడుగుతున్నారు. రాబోయే ఎన్నికల్లో మీ పతనం విశాఖ నుంచే మొదలవుతుంది జగన్" అని ఎక్స్లో పేర్కొన్నారు.

## బదిలీ వేల అదరాబాదురా

# నియామకాలు ఎందుకు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ప్రధానంగా మున్సిపల్ కమిషనర్ నియోజకవర్గం ఎమ్మెల్యే జోగారావు తీరుతనులపై సూటిగా ఆరోపణ అస్త్రాలను సంధించారు. కమిషనర్ బాధ్యతలు చేపట్టిన నుండి నేటి వరకు పెట్టిన ప్రతి సంతకం వెనుక ఎంతో కొంత ఆర్థిక లావాదేవీలు దాగి ఉన్నాయని లంచం లేనిదే సంతకం కలదు అన్న చందాన ప్రతి పనికి ఒక రేటు చొప్పున మొట్ట చెప్పాల్సి వచ్చేది అన్న గుసగుసలు ఆలస్యంగా వెలుగులోకి తన దృష్టికి వచ్చాయని అందుకు నిదర్శనంగా నిన్నటి బదిలీ రోజున చేపట్టిన నియమకాలే అర్థం పడుతున్నాయని అన్నారు. అర్హత ఉందా లేకపోయినా డబ్బులు ఇచ్చిన వాడికి నియమకాలు చేపట్టి కమిషనర్ తన ప్రత్యేకతను చాటుకున్నారని దీనిపై విచారణకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని సరైన పరిష్కారం దొరకకపోతే తెలుగుదేశం జనసేన పార్టీ తరఫున న్యాయ విచారణకు ముందుకు వెళ్లే దాంట్లో సందేహం లేదని అన్నారు.

కలెక్షన్ ఏజెంట్గా కమిషనర్ సూత్రధారుడిగా ఎమ్మెల్యే ఉన్నట్లుఅనుమానాలు ఉన్నాయని హైదరాబాదులో నియామకాలు వెనక అసలు పాత్రధారులు ఎవరో సూత్రధారులు ఎవరు బయటపడాల్సి ఉందని అంతవరకు జనసేన టిడిపి తరపున పోరాటం చేయడం ఆగదని ఇప్పటికే నియోజకవర్గంలో ఏ శాఖలో కూడా ఎమ్మెల్యే ప్రమేయం లేకుండా పనులు జరగడం లేదన్న విషయం బహిరంగ రహస్యమేనని నియోజకవర్గంలో అధికారుల ఆధిపత్యం కంటే ప్రజాప్రతినిధుల ప్రేమే యం ఎక్కువగా సాగుతుందని అది అందరికీ తెలిసిందేనని జరిగిన విషయాలన్నిటిపై దర్యాప్తు చేసే విధంగా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బార్నాల సీతారాం మజ్జి వెంకటేష్, పూల సత్యనారాయణ లతోపాటు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 12 వ వార్డులో తప్పుడుసర్వేనెంబర్తో అక్రమనిర్మాణం

ఆరిలోవ, ఫిబ్రవరి 1 మేజర్న్యూస్ :జీవీఎంసీ, 12వ వార్డు చినగదిలి, రామలక్ష్మణ పురం, రోడ్డు ఆనుకుని రెండో లైన్ లో తప్పుడు సర్వే నంబర్, రిజిస్ట్రేషన్ తో సుమారు 150 గజాల స్థలంలో ప్లాన్ లేకుండా జీవీఎంసీ, టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులు చెల్లించి. జీ ప్లస్ టు భవనాన్ని చిన్న అనే వ్యక్తి చేపట్టాడు. అంతేకాకుండా అదనపు పై అంతస్తు నిర్మాణానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ఆ ప్రాంత సచివాలయం సెక్రెటరీ సంతోష్ ఆ బిల్డింగ్ నిర్మాణానికి జీవీఎంసీ, టౌన్ ప్లానింగ్ అధికారుల కు సొమ్ములు అందజేసినట్లు సమాచారం. పర్మిషన్లు లేకపోయినా ప్రతి బిల్డింగ్ కి సెక్రెటరీ పాత్ర ఎక్కువ కావడంతో ప్లాన్ కూడా మీకు అవసరం లేదంటూ పర్మిషన్లు తానే ఇచ్చేస్తున్నారు. 12వ వార్డు అక్రమలకు, అదనపు అంతస్తులకు స్థానిక కార్పొరేటర్ సైతం దృష్టి సారించకపోవడంతో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎవరి అండదండలతో జీవీఎంసీ నిధులకు గండి కొడుతూ ఈ నిర్మాణాలకు చక్రం ఎవరు తిప్పుతున్నారు? చిన గదిలి, ఆరిలోవ ప్రాంతాల్లో గ్రూప్ హౌస్, అపార్ట్మెంట్లు కు కనీస రహదారి లేకుండా ప్లాన్లు ఇచ్చేస్తున్నారు. తక్కువ స్థలంలో ఎక్కువ అంతస్తులు కట్టి లక్షల కొలది బిల్డర్లు సొమ్ము చేసుకుంటున్నారు. జీవీఎంసీ ఆదాయానికి గండి పడుతున్న, జీవీఎంసీ, టౌన్ ప్లానింగ్ అధికారులు, స్థానిక కార్పొరేటర్ స్పందించకపోవడం పై సొమ్ములు చేతులు మారుతున్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వెంటనే జీవీఎంసీ కమిషనర్ స్పందించి ఈ నిర్మాణం చేపట్టిన వారిపై కఠిన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.

# ఊగిసలాటలో తెలుగుదేశం పార్టీ క్యాడర్

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో నిరంతరము మెలుగుతూ 2024 సంవత్సరంలో శాసనసభ అభ్యర్థిగా పోటీలో ఉంటారని, తెలుగుదేశం పార్టీ క్యాడర్ అంతా రమణమూర్తి వెనుక నడుస్తూ ముందుకు సాగుతుంది. నూతనంగా నాడి పట్టిన డాక్టర్ ప్రముఖ న్యూరాలజిస్ట్ బగ్గు శ్రీనివాస్ పేరు నియోజకవర్గంలో బాహాటంగా వినిపిస్తుంది. తెలుగుదేశం క్యాడర్ సైతం సందిగ్ధంలో పడింది. తండ్రి వారసత్వ రాజకీయం ఆసరాగా చేసుకుని నియోజకవర్గంలో పావులు కదుపుతున్న బగ్గు శ్రీనివాస్, అధిష్టానం తన పేరే ఖరారు చేసిందని తనకు మద్దతుగా నిలవాలని నియోజకవర్గంలో ముందుకు సాగుతూ, పోలాకి మండలం గుప్పెడిపేట గ్రామంలో ఇటీవల మెడికల్ క్యాంపు నిర్వహించారు. తనను ఆదరించాలని ప్రజా సేవకు సన్నద్ధమవుతున్నానని సంకేతాలు ఇచ్చారు. సేవా కార్యక్రమాలు, మెడికల్ క్యాంపులు రూపంలో పరిచయాలను పెంచుకుంటూ ద్వితీయ శ్రేణి నాయకులతో సంబంధాలను పటిష్టం చేసుకుంటున్నారు. తండ్రి బగ్గు లక్ష్మణరావు మాజీ శాసన సభ్యులుగా, జిల్లా పరిషత్ చైర్మన్ గా తనకున్న పరిచయాలతో నియోజకవర్గ నాలుగు మండలాల్లోనూ ద్వితీయ శ్రేణి నాయకులతో మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం. రాజకీయ చతురంగంలో ఆరితేరిన నేతలు తమకు మద్దతుగా నిలవాలని తెలుగుదేశం ద్వితీయ శ్రేణి నాయకులకు కార్యకర్తలకు విజ్ఞప్తి చేయడం. ఎన్నికల సమయంలో ఇటువంటి పరిస్థితి ఏంటని పార్టీ క్యాడర్ బాహటంగానే విమర్శలు చేస్తున్నారు. అధినేత ఆదేశాల కోసం ఎదురుచూస్తూ నియోజకవర్గంలో ఇటువంటి పరిస్థితి ఎదురు కావడానికి ఎవరికి తోచిన ఊహాగానాలు వారు విశ్లేషించుకుంటూ చివరకు జనసేనకే నరసన్నపేట కేటాయిస్తారేమో అనే అనుమానాన్ని కూడా వ్యక్తం చేస్తున్నారు. అధినేత ఆడిన డబల్ గేమ్ తో నరసన్నపేట లోని పార్టీ శ్రేణులు ఏం చేయాలో పాలు పోనిస్థితికి చేరుకున్నారు.

పార్టీ అభ్యర్థి ఎంపిక కోసం తెలుగుదేశం పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది నియోజకవర్గంలో సర్వే మొదలుపెట్టినట్లు ఐ వి ఆర్ ఎస్ ద్వారా ఆరా తీస్తున్నట్లు సమాచారం. అధిక శాతం ప్రజలు బగ్గు రమణమూర్తి అభ్యర్థిత్వానికి మొగ్గు చూపుతున్నారని, అయినా నియోజకవర్గంలో బలమైన ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ ను ఢీకొట్టే సమఉజ్జీని ఎదికే పనిలో చంద్రబాబు ఆలోచన చేస్తున్నారని, ఆర్థిక పరిపుష్టి కూడా గెలుపుకు ప్రధాన పాత్ర వహిస్తుందని అభిప్రాయముతో బగ్గు శ్రీనివాస్ కే పార్టీ టికెట్ కేటాయింపు జరుగుతుందని కొంతమంది అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. నాలుగు మండలాల పరదిగలిగిన నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు, నాయకుల అభిప్రాయాలకు విలువనిచ్చి ఆమోదయోగ్యమైన అభ్యర్థికి టికెట్ కేటాయించాలని లేనియెడల తెలుగుదేశం పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని తెలుగుదేశం కార్యకర్తలు బాహాటంగా వ్యాఖ్యానించడం కొసమెరుపు. కొద్ది రోజులు వేచి చూస్తే సందిగ్ధం తొలగిపోతుంది. అని అనుకున్న వారు మరికొందరు. ఏది ఏమైనా తెలుగుదేశం పార్టీలో ఉన్న ఈ అనిశ్చిత పరిస్థితి ఎంత వేగంగా తొలగిస్తే పార్టీకి అంత మంచి జరుగుతుందని లేనియెడల అత్యంత నష్టం వాటిల్లే ప్రమాదం ఉందనితెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వాపోతున్నారు. ఇప్పటికే ధర్మాన ఎన్నికల ప్రచారంతో ముందంజలో ఉండడం, ఐదోసారి ఎమ్మెల్యేగా గెలుపుకు వ్యూహరచన చేస్తూ నియోజకవర్గంలో తాను చేపట్టిన అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. ధర్మాన లాంటి సీనియర్ నాయకులను ఢీకొట్టేందుకు తెలుగుదేశం పార్టీ ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చి ఉండాలి. కానీ ఇంకా కార్యకర్తల్లో గందరగోళానికి కారణం కావడం ఎటువంటి పరిస్థితులకు దారితీస్తాయో వేచి చూడాలి.

# అక్కిరెడ్డిపాలెంలో ఆక్రమణలు తొలగింపు

(మొదటి పేజీ తరువాయి)

ఎటువంటి ఆధారం లేక నిర్మించుకున్న నిరుపేదల గృహాలను, షెడ్లను మాత్రమే తొలగించారని నివాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఆక్రమణల తొలగింపు కార్యక్రమం మొదటి విడతగా కొంతవరకు ఇప్పుడు తొలగించామని, అసంపూర్ణంగానే జరిగిందని రెండవ విడతలో మొత్తం ఆక్రమణలు తొలగిస్తామని తహశీల్దార్ గంగాధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్ఐ రమేష్, వీఅర్ఓలు, వీఅర్ఏలు, గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

**నకిలీ పట్టాలతో నిర్మాణాలు....**

నిర్మిస్తున్న ఇంటికి ఏమైనా అనుమతులు ఉన్నాయా అంతే ఇదిగో అంటూ నిరభ్యంతరంగా నకిలీ పట్టాలను చూపిస్తూ ఇవి మాకు ఎమ్ఆర్ఓ ఇచ్చారంటూ సమాధానం ఇస్తున్నారు ఇక్కడి ఆక్రమణదారులు. తీరా పట్టా కాగితం చూస్తే పేరు వాళ్ళది కాదు,సర్వే నంబర్ కూడా ఇక్కడిది కాదు. ఇలా అవగాహణ లేనివారు ఎవరైనా అడిగితే చూపిస్తూ దర్జాగా ప్రభుత్వ భూమిలో ఇళ్ళులు నిర్మించుకున్నారు. ఇలా ఇక్కడ నిర్మించిన ఇల్లులు కోకొల్లలు గా ఉన్నాయని, వాటిని తొలగించడంలో మాత్రం రెవెన్యూ అధికారులు అడుగు ముందుకు వేయలేకపోతున్నారు.

**ఆక్రమణ నిర్మాణాలకు కరెంట్ కనెక్షన్స్...**

అక్కిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో ఎటువంటి ఆక్రమణ అయినా సరే తనకు అనవసరం అంటూ నా వాటాకు ఒక పది వేలు ఇస్తే కనెక్షన్ ఇచ్చేస్తానని దొరికిన కాడికి దోచుకొని, అందినంతా తిని ఇష్టానుసారంగా కరెంట్ మీటర్లు బిగించేసాడు అక్కడి లైన్ మెన్. ఆక్రమణలు తొలగిద్దామని వెళ్లిన రెవెన్యూ అధికారులకు ఒక్కసారిగా మైండ్ బ్లాక్ అయ్యింది. వాస్తవంగా అయితే మీటర్ ఎర్పాటు సమయంలో అవసరం అయినా పత్రాలు తీసుకొని లేదా పంచాయతీ తీర్మానం చేయాలి లేదా గ్రామ ప్రథమ పౌరుడు అయిన సర్పంచ్ దృష్టిలో పెట్టాలి కానీ ఇక్కడ అంతా సీన్ రివర్స్. అసలు ఒక్క మీటర్ ఏర్పాటుకు కూడా గ్రామ సర్పంచ్ ను అడిగిన పాపాన పోలేదట.

# త్వరితగతిన జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియ

## విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ కార్యవర్గానికి కలెక్టర్ హామీ

**విశాఖపట్నం, ఫిబ్రవరి 01, మేజర్న్యూస్:** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియ త్వరితగతిన జరుగుతోందని జిల్లా కలెక్టర్ మల్లికార్జున వెల్లడించారు. ప్రభుత్వం వీలైనంత త్వరగా ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తుందని విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ కార్యవర్గానికి ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జర్నలిస్ట్ హౌసింగ్ స్కీం లో భాగంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ మల్లికార్జున కు విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ కార్యవర్గం గురువారం విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా కలెక్టర్ మల్లిఖార్జున మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల దరఖాస్తుల ప్రాథమిక వెరిఫికేషన్ పూర్తయ్యిందని చెప్పారు.అర్హత గల ప్రతీ జర్నలిస్టు కీ న్యాయం జరుగుతుందని అన్నారు.వీలైనంత వేగంగా ఈ





ప్రక్రియను పూర్తిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ రావడానికి ముందే ప్రక్రియ ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. అనంతరం సొసైటీ కార్యవర్గ సభ్యులు నూతనంగా భాధ్యతలు చేపట్టిన జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ను కలసి వీలైనంత వేగంగా స్థలాన్ని ఫైనలైజ్ చెయ్యాలని కోరారు. సొసైటీ విజ్ఞప్తి పట్ల ఆయన సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ గౌరవ అధ్యక్షులు జి. జనార్ధన రావు, అధ్యక్షులు బి. రవికాంత్,ఆర్గనైజింగ్ సెక్రటరీలు పీఏ రావు,బొప్పన రమేష్,సహాయ కార్యదర్శిలు పి.శ్రీనివాస రావు,బందరు శివప్రసాద్, ఎం.చిట్టి బాబు, అనురాధ, సీనియర్ జర్నలిస్టు శ్రీరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మా ఎమ్మెల్యే వాసుపల్లిని మళ్ళీ గెలిపించుకుంటాం..

**– అలుపున కనక రెడ్డి ఆధ్వర్యంలో బర్తడే వేడుకలు**

**– వృద్ధులకు చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 01, మేజర్న్యూస్:** వైసీపీ జెండా దక్షిణ నియోజకవర్గంలో ఎగరవేసే విధంగా మేమంతా ఐక్యతతో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ని గెలిపించుకుంటామని వైసిపి నాయకులు ముక్తకంఠంతో చెప్పారు. 35 వార్డు పూర్ణ మార్కెట్ జంక్షన్ వద్ద ఆ వార్డు వైసిపి అధ్యక్షుడు అలుపున కనక రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలుపున కనక రెడ్డి మాట్లాడుతూ హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా పూర్ణ మార్కెట్ దుర్గమ్మ వారి సాక్షిగా మూడోసారి కూడా ఇక్కడ గెలిచేది ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాత్రమేనని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా నిత్యం ప్రజా సేవలోనే ఉంటూ ఇంటికి వెళ్లి మరి ఆర్థిక సాయం అందించే మందించే మనసున్న నాయకుడు తమ వాసుపల్లి గణేష్ కుమార్ అని కొనియాడారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా తామంతా ఐక్యతతో వాసుపల్లి గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో కుళ్ళిన చీడపురుగులు పోయి.. జగనన్న ఆశయం కోసం పని చేసే మంచి మనసున్న



నాయకులు తనతో ఉన్నారని వెల్లడించారు. పేదలకు అన్యాయం చేసే టిడిపి పార్టీని వీడి రాష్ట్ర ప్రజలే తన కుటుంబంగా భావించి అండగా నిలబడిన జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. తన పుట్టినరోజులు పురస్కరించుకొని ముందు రోజే మంచి కార్యక్రమాన్ని తలపెట్టిన 35వ వార్డు వైసిపి అధ్యక్షుడు అలుపున కనకారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 35 వార్డు వైసిపి నాయకులు వాసర్ల సుబ్రహ్మణ్యం, అబ్బిరెడ్డి ఆది విష్ణు రెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

# అద్భుతమైన ప్రదర్శనలతో సూపర్ జోడి

విశాఖపట్నం, 01 ఫిబ్రవరి 2024: జీ తెలుగు ప్రారంభించిన నాన్ఫిక్షన్ షో సూపర్ జోడీ.సెలబ్రిటీ డ్యాన్స్ రియాలిటీ షోగా ఘనంగా లాంచ్ చేసిన ఈ షో మొదటి మెగా లాంచ్ ఎపిసోడ్ అభిమానులను ఎంతగానో అలరించిందని .మరిన్ని అద్భుత ప్రదర్శనలతో రెండో ఎపిసోడ్ తో సూపర్ జోడీ షో ప్రేక్షకుల ముందుకు రాబోతోందని మీడియా ప్రతినిధి తెలిపారు.ప్రతి ఆదివారం ఎపిసోడ్లతో అలరించేందుకు సిద్ధమవుతున్న సూపర్ జోడీ రెండో ఎపిసోడ్ ఫిబ్రవరి 04న, ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రసారం కానున్నదని అన్నారు రెండో ఎపిసోడ్ ప్రేక్షకులను మరింత ఉర్రూతలూగించనుందని యాంకర్ ఉదయ భాను వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ షోకి అందాల తారలు మీనా, శ్రీదేవి విజయ్ కుమార్తో పాటు,కొరియోగ్రాఫర్ రఘు మాస్టర్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారన్నారు.ఆపరేషన్ వాలెంటైన్ ప్రమోషన్ లో భాగంగా సూపర్ జోడీ గ్రాండ్ లాంచ్కి మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ముఖ్య అతిథిగా హాజరై మరింత గ్లామర్ జోడించారన్నారు . ఈ ఎపిసోడ్ కొనసాగింపుగా ప్రసారం కానున్న రెండో ఎపిసోడ్లో మరో నాలుగు సెలబ్రిటీ జోడీలైన తనూజ–కృష్ణ, పింకీ–శివ, అంజనా–సంతోష్, దిలీప్–యష్మి ఆకట్టుకునే ప్రదర్శనలతో గ్రాండ్ ఎంట్రీ ఇవ్వనున్నారన్నారు.

# జగన్ పాలనలో కోటి కాంతుల సంక్షేమ బావుటా

### - కె.కోటపాడులో గడప గడపకు పర్యటించిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



దేవరాపల్లి / కె.కోటపాడు, ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో కోటి కాంతులతో సంక్షేమ బావుటా ఎగురవేశారని ఉప ముఖ్యమంత్రి,పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. వృద్ధాప్యంలో ఉన్న తమ జీవితాలకు ఈ ప్రభుత్వంలో పొందుకుంటున్న రూ. 3000 పింఛను నెలంతా గౌరవంగా జీవించేందుకు ఎంతగానో తోడ్పడుతున్నాయని, తమకు న్యాయం చేసిన సీఎం జగన్ తమకు పెద్ద కొడుకుతో సమానమని, జగన్ ఋణం తీర్చుకోలేనిదని పలువురు వృద్ధులు గడప గడపకు పర్యటించిన డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడుకి తెలిపారు. మండల కేంద్రం కె.కోటపాడులో గురువారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అయన పాల్గోని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో ఉన్న అరకొర సమస్యలను త్వరితగతిన తీర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయలేని నాయకులకు, అధికారుల దిశానిర్దేశం చేశారు. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని పలకరించి వారికీ అర్థిక సహాయం అందించారు. ఎటువంటి ఆధారం లేకుండా దయనీయమైన అవస్థలో ఉండి మంత్రికి వారి సమస్యను ఏకరువు పెట్టగా, మంత్రి స్పందించి ప్రభుత్వం తరఫున సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు, పింఛను అమలు అయ్యేవరకు ప్రతి నెలా పింఛను మొత్తాన్ని సొంతంగా అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో రూ. 5 లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులతో శ్రీరావాలమ్మ తల్లిగుడి వరకు నిర్మించిన అంతర్గత సీసీ రోడ్డును, రూ.18 లక్షల రూపాయలతో శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మండపాన్ని ,రూ.1.20 కోట్ల రూపాయల నిధులతో 1 నుండి 7వ వార్డు వరకు అంతర్గత సీసీ రోడ్లు డ్రైనేజీ కాలువలను,రూ.10 లక్షల రూపాయలతో దిగువ యాతపేట నుండి నిర్మించిన సిసి డ్రైనేజ్ వ్యవస్థ,రూ.20.80 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన వైయస్సార్ హెల్త్ క్లినిక్ నూతన భవనాన్ని, జల్ జీవన్ మిషన్ లో భాగంగా రూ.2.20 లక్షల రూపాయల ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు నూతన వాటర్ ట్యాంక్ ను ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఈర్లే అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, మండల స్థాయి అధికారులు, వైసిపి మండల పార్టీ నాయకులు, దేవరాపల్లి జెడ్పీటీసీ కర్రీ సత్యం, మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పద్మనాభం మండల పరిషత్ ఎంపిడీఓగా బి.శైలజ



పద్మనాభం, ఫిబ్రవరి 1,మేజర్ న్యూస్: పద్మనాభం మండల పరిషత్ నూతన ఎంపీడీఓగా బి.శైలజ గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈమె శ్రీకాకుళం జిల్లా హిరమండలం ఎంపిడీఓగా పనిచేసి రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపద్యంలో ఆమె పద్మనాభం బదిలీ అయ్యారు. పద్మనాభం ఎంపిడీఓగా పనిచేసిన ప్రభాకరరావు ఇతర జిల్లాకి బదిలీ అయ్యారు

## మూగజీవులకు గాలికుంటు వ్యాధి టీకాలు



దుంబ్రిగుడ, ఫిబ్రవరి 1, మేజర్న్యూస్:- మండలంలోని కొర్ర పంచాయతీ కేంద్రంలో గురువారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పంచాయతీ గ్రామంలోని 500 మూగజీవులకు గాలికుంటు వ్యాధి టీకలను వేశారు. వైద్యాధికారిని రాజశ్రీ మాట్లాడుతూ మూగజీవులు కలిగిన ప్రతి ఒక్క గిరిజనులు గాలికుంటు వ్యాధి టీకలను వేయించాలని చెప్పారు. దీనివల్ల మూగజీవులకు పలు రకాల వ్యాధులు సోకే అవకాశం ఉండదన్నారు. మూగ జీవులకు ఎటువంటి వ్యాధులు తోకిన తక్షణమే స్థానిక ఏహెచ్ఏలకు సమాచారం అందిస్తే వెంటనే వైద్య సేవలు అందించడం జరుగుతుందని, అన్ని రకాల మందులు కూడా అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్క గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ ఎస్ సుబ్బారావు, ఏ హెచ్ ఏ ఏ జానకమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### దళితవాడ పంచాయతీ సాధన

## సంకల్ప సభను విజయవంతం చేయండి



పాయకరావుపేట ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్:ఫిబ్రవరి 10వ తేదీన అంబేద్కర్ ఇండియా మిషన్ ఆధ్వర్యంలో పాయకరావుపేటలో జరగనున్న దళితవాడ పంచాయతీ సాధన సంకల్ప సభను విజయవంతం చేయవలసిందిగా జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు మరియు పాయకరావుపేట అంబేద్కర్ ఇండియా మిషన్ నాయకుడు బోడపాటి శ్రీను పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బోడపాటి శ్రీను అంబేద్కర్ ఇండియా మిషన్ వ్యవస్థాపక అధ్యక్షులు,డి.జి.పి పి.వి సునీల్ కుమార్ ఐ.పీ.ఎస్ ను వైజాగ్ లో మర్యాదపూర్వకంగా కలిసి సభకు సంబంధించిన అంశాలను చర్చించారు.ఈ కార్యక్రమంలో పాయకరావుపేట ఏఐఎం దళిత నాయకులు ఇంజరపు సూరిబాబు పాల్గొన్నారు.

### ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీలో బిసిఎల్ఎస్

## ట్రైనింగ్ కోర్స్‌లో శిక్షణ తరగతులు



తగరపువలస ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ స్థానిక సంగీవలస ఎన్ ర్ ఐ మెడికల్ కాలేజీ లో 13 నర్సింగ్ కాలేజీ లకు చెందిన నర్సింగ్ విద్యార్థుల కు బి. సి. ఎల్. ఎస్ ట్రైనింగ్ కోర్స్ లో శిక్షణ తరగతులను 1-2-2024 నుంచి ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతులు సోమవారం 12-2-2024 వరకు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. ఈ బి. సి. ఎల్. ఎస్ శిక్షణకు ఇన్స్ట్రక్టర్ గా డా. సి. రాకేష్ వ్యవహారిస్తున్నారు అని ఎన్. ర్. ఐ మెడికల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ డిన్ డా పి. వి సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. సిబా ఫ్రాన్సెస్ మరియు ఎన్. ర్. ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పి. శివ ప్రసాద్ పాలొగొన్నారు.

## నేడు దేవరాపల్లిలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం



దేవరాపల్లి, ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ : దేవరాపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు నేడు (శుక్రవారం ) ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం వాటిల్లనుందని స్థానిక విద్యుత్తు సబ్ స్టేషన్ ఏ.ఈ కర్రి శంకరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ లో మరమ్మతు పనులు కారణంగా ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఈ విద్యుత్తు అంతరాయానికి విద్యుత్తు వినియోగదారులంతా సహకరించాలని కోరారు.

## పాయకరావుపేట ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన కే.స్వప్న



పాయకరావుపేట ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్:పాయకరావుపేట ఎంపీడీవో గా కే.స్వప్న గురువారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఇక్కడ ఎంపీడీవో గా పనిచేసిన సాంబశివరావు వేరే చోటుకు బదిలీ కాగా ఆ స్థానంలో స్వప్న ఇక్కడికి వచ్చారు.ఈ మేరకు ఈవోపీఆర్డి చంద్రశేఖర్,పంచాయతీ కార్యదర్శులు,ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది గురువారం నూతన ఎంపీడీవోను కలిసి అభినందించారు.

## చోడవరం ప్రేమ సమాజంలో తులసీరావు జయంతి వేడుకలు

### -పాడి రైతులకు వరం తులసిరావు ప్రస్థానం
### - 40 ఏళ్ల క్షీర విప్లవ యోధుడికి ఘన నివాళి
### - విశాఖడైరీ డైరెక్టర్ దాడి పవన్ కుమార్



**చోడవరం, ఫిబ్రవరి 1 ,మేజర్న్యూస్:** చోడవరం పట్టణంలోని ప్రేమ సమాజంలో పూర్వపు విశాఖ డైరీ చైర్మన్ కీ.శేషులు ఆడారి తులసిరావు జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. విశాఖ డైరీ డైరెక్టర్ దాడి పవన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రేమ సమాజంలోని పిల్లలకు అల్పాహారం ఏర్పాటు చేశారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డైరీ డైరెక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ పాడి రైతులకు వరం తులసిరావు ప్రస్థానం అని, సుమారు నాలుగు దశాబ్దాల పాటు క్షీర విప్లవ యోధుడిగా అనేక సంస్కరణలు తీసుకువచ్చి, పాడి రైతుల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. నేడు మన మధ్య ఆయన లేనప్పటికీ, తులసి రావు అడుగు జాడలు పలువురికి ఆదర్శం అన్నారు. పాడి రైతుల ఆర్థిక భరోసా , విద్య, వైద్యం తో పాటు అనేక అభివృద్ధి , సేవా కార్యక్రమాలలో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. అంతకుముందు తులసి రావు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశాఖ డైరీ చోడవరం ఏరియా మేనేజర్ రాము, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లిలో టిడిపి ప్రచారం



**నక్కపల్లి, ఫిబ్రవరి 1, మేజర్న్యూస్:** :నక్కపల్లి గ్రామంలోలి లిబాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటీకార్యక్రమాన్నినక్కపల్లి మండల గ్రామ శాఖ అధ్యక్షులు అడ్డారి లోవరాజుఆధ్వర్యంలో నక్కపల్లి మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో గురువారం గాంధీ నగర్ కాలనీ లో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఉమ్మడి పెట్టిన మేనిఫెస్టోనుతల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది చదువుకుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15000ఆడబిడ్డ నిధి 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు దీపం పథకం పేరుతో ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రతి రైతుకు సంవత్సరానికి 20000 రూపాయలు ఆర్థిక సాయం ఇంటింటికి మంచి నీరు పథకాలపై తెలియజేశారు.బాబుతోనే మంచి భవిష్యత్తు ఉందనిబ్బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ ఆన్లైన్ కార్యక్రమం మహిళలకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ మీసాల ఉమామహేశ్వరరావు, బూత్ ఇంచార్జ్ దేవరపు లో వరాజు,బూత్ ఇంచార్జ్ పెద్దిరెడ్డి రమేష్, బూత్ ఇంచార్జి కొప్పిశెట్టి వీరబాబు,రమణ, అప్పారావు, సుబ్బారావు,బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ఆదిమ జాతి గిరిజనులకు సౌకర్యాలు కల్పించండి



**జి.మాడుగుల,ఫిబ్రవరి 1, మేజర్న్యూస్:**జి.మాడుగుల మండలంలో వంజరి పంచాయతీ దేవరపల్లి పివిటిజిలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొర్రా సర్బునాయుడు డిమాండ్ చేశారు. దేవరపల్లి గ్రామంలో 10 ఎకరాలు భూమి పైబడి ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్నట్లు వంటి సంక్షేమ పథకాలకు అర్హులు కారని,చెప్పి, గతంలో మంజూరు చేసిన నలుగురు వృద్ధాపు పెన్షన్ తొలగించారని ఆయన అవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఇంట్లో వాడుతున్నా కరెంట్ బిల్లు కట్టాలని,ఆరుగురుకి నోటీసులు ఇచ్చారనిఒక్కొక్కరికి కరెంట్ బిల్లు 7వేలు రూపాయలు పైనా ఉన్నద ని అన్నారు. ఒకేసారి అంత పెద్ద మొత్తం లో 10ఎకరాలు భూమిని అన్నదమ్ములకు పట్టాదారు పాసుపుస్తకలు విభజన చేసి ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సంక్షేమ పథకాలను తిరిగి లబ్ది పొందేలా చూడాలని, సచివాలయ సిబ్బందిని లబ్ది కోల్పోయిన ఆదిమ జాతి గిరిజనులు (పివిటీజీ)లు కాళ్ళరేగేల తిరిగినా సచివాలయ సిబ్బంది మరియు రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదనీ.వంజరి పంచాయతీ-2 కిముదుపల్లి సచివాలయ సిబ్బంది విధులను సరిగా సమయానికి రావడం లేదని తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించిలబ్ది కోల్పోయిన (పివిటిజి) ఆదివాసులకు న్యాయం చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు

## నిరాశపర్చిన బడ్జెట్:సీపీఎం



నక్కపల్లి, ఫిబ్రవరి 1 మేజర్న్యూస్:నేడు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ తీవ్ర నిరాశ నిస్పృహలకు గురిచేసింది. రాష్ట్రానికి సంబంధించిన ఎలాంటి ప్రతిపాదనలు బడ్జెట్లో లేవని,విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలో కొనసాగించే విషయం గానీ, పోలవరం ప్రాజెక్టుకు నిధులు, నిర్వాసితుల విషయం గాని, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, వెనుకబడిన ప్రాంతాలకు ప్యాకేజీలు, కడప ఉక్కు ఫ్యాక్టరీ, అమరావతి రాజధానికి నిధులు, విభజన హామీల ప్రస్తావన వంటి తదితర ఏ అంశాలు ఈ బడ్జెట్లో లేకపోవడమంటే ఆంధ్ర ప్రజలను వంచించడమే అని సిపిఎం జిల్లా కార్య వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు అన్నారు.కేంద్ర బడ్జెట్ గత 10 ఏళ్లుగా ఆంధ్ర విషయంలో విషాదంగానే వుందని,ఈ బడ్జెట్ లో 99 శాతం ప్రజలకు ఎలాంటి ఉపశమనం లేదన్నారు.బడా కార్పొరేట్లకు వికాసం, సామాన్యులకు విషాదం మిగిల్చిందన్నారు. ప్రభుత్వ రంగ ఆస్తులన్నీ అంబానీ, అదాని లాంటి బడాకార్పొరేట్‌లకు కట్టబెట్టడానికే మోడీ ప్రభుత్వం ప్రాధాన్యతను ఇచ్చింది. నిరుద్యోగులకి తీవ్రంగా అన్యాయం జరిగింది. ధరల పెంపుదలతో ప్రజలపై భారాలు పెరిగాయి. ప్రత్యక్ష పన్ను రాయితీలన్నీ కార్పొరేట్ కంపెనీలకి ఇచ్చి పెంపుదల భారం అంతా మధ్యతరగతి, ఉన్నత మధ్యతరగతి, ఉద్యోగవర్గాలపై వేశారు. సామాన్య, పేద ప్రజల సాధారణ ప్యాసింజర్ రైళ్ళను భవిష్యత్‌లో పూర్తిగా తొలగించి వాటి స్థానంలో వందేభారత్ రైళ్ళను తీసుకొచ్చి రైళ్ళ ప్రయాణం నుంచి సామాన్యులను, పేదలను దూరం చేయనున్నారని ఈ బడ్జెట్ అర్థమౌతుంది. గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధిహామీ పథకంకు ఈ బడ్జెట్‌లో కేవలం 86వేల కోట్లు మాత్రమే కేటాయించారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న ఈ పథకాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసే ప్రయత్నంలో భాగమని అర్థమౌతుంది. వ్యవసాయం రంగం, విద్య, ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం మరియు ఎస్సీ, ఎస్టీలు, ఇతర పథకాలకు కేటాయింపులు తక్కువగా వున్నాయి. మహిళలు మరియు పిల్లల పథకాలకు నిధులు తగ్గించారు. ఎరువులు, ఆహార సబ్సిడీలను కుదించారన్నారు.

## విజనరీమెన్ చంద్రబాబు నాయుడు

### - బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి.



అనకాపల్లి, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్: భవిష్యత్ తరాలకు అవసరమైన పునాదిని నిర్మించగల సమర్థుడు, విజనరీమెన్ ఒక్క చంద్రబాబు నాయుడు మాత్రమేనని బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి బైరా అన్నారు. గురువారం ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా నదుల అనుసంధానం బాబు హయాంలోనే జరిగిందన్నారు. గోదావరి మిగులు జలాలు కృష్ణా బేసిన్ లోకి పంపిస్తూ, శ్రీశైలం వద్ద కృష్ణా జలాలను రాయలసీమకు మళ్ళిస్తూ, సముద్రంలో కలిసే గోదావరి మిగులు నీటిని ఉత్తరాంధ్ర ప్రజలకు ఇవ్వడం ఒక్క నదుల అనుసంధానంతోనే సాధ్యమైందని అన్నారు. అలాగే చంద్రబాబు నాయుడు విజన్ లోనిదే భోగాపురం ఎయిర్ పోర్ట్ కూడా ఒకటి. అసలు భోగాపురం ఎయిర్ పోర్ట్ అనేది ఒక్క విమాన రాకపోకలకు మాత్రమే కాకుండా ఇండియా మొత్తం మీద ఉన్న 900 లేదా వెయ్యి విమానాల మరమ్మత్తులు, ఓవర్ హీలింగ్, మేయింటినెన్స్ లకోసం ఇతర దేశాలైన సింగపూర్, శ్రీలంక, ఇండోనేషియా లపై ఆధార పడకుండా సొంతంగా మన దేశంలో ఒకటి ఉండాలని విజన్ తో సంపద సృష్టికోసం, ఉపాధి మెరుగుపడటం కోసం ఎర్పాటు చేసినదే భోగాపురం ఎయిర్ పోర్ట్. అలాగే కియా కార్ల పరిశ్రమ. సాధారణంగా కార్ల పరిశ్రమలు చెన్నై లో ఉంటాయి లేదా పోర్ట్ కు దగ్గరలో ఎర్పాటు చేస్తారు. కానీ కియా కార్ల తయారీ పరిశ్రమను ఆంధ్రాలోనే అనంతపురం జిల్లాలోనే ఉంది. అంటే అది చంద్రబాబు నాయుడు విజన్ అని, మరొక్కసారి విజనరీమెన్ చంద్రబాబు నాయకత్వంను ఆంధ్రప్రదేశ్ ప్రజలు కోరుకుంటున్నారని ఆయన అన్నారు.

## జనసేన సీటు స్థానికురాలైన అంగూరి శివ కుమారికి కేటాయించాలి

### జనసేన పాయకరావుపేట నియోజకవర్గం ఇన్‌చార్జ్ గెడ్డం బుజ్జి



**పాయకరావుపేట ఫిబ్రవరి 1 మేజర్న్యూస్:** పాయకరావుపేట అసెంబ్లీ సీటు జనసేన పార్టీ తరఫున స్థానికురాలైన మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారికి కేటాయించాలని జనసేన పార్టీ సీనియర్ నాయకులు పాయకరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ గెడ్డం బుజ్జి డిమాండ్ చేశారు.గురువారం పాయకరావుపేట షీలానగర్ లో అంగూరి శివ కుమారి అద్దెకు తీసుకున్న నూతన నివాస గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గెడ్డం బుజ్జి పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా శివకుమారి మాట్లాడుతూ గెడ్డం బుజ్జి సూచనల మేరకు ప్రజలకు అందుబాటులో ఉండేందుకు శ్రీ రాంపురం నుంచి మండల కేంద్రమైన పాయకరావుపేటకు మకాం మార్చినట్లు తెలిపారు.రానున్న ఎన్నికల్లో తమ నాయకుడు గెడ్డం బుజ్జి నాయకత్వంలో జనసేన పార్టీ తరఫున సీటు పొంది అత్యధిక మెజార్టీతో గెలిచి తమ విజయాన్ని అధినేత పవన్ కళ్యాణ్ కు బహుమతిగా అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గెడ్డం చైతన్య,పాయకరావుపేట మండల అధ్యక్షులు యగదాసు నానాజీ,నక్కపల్లి మండల అధ్యక్షులు వెలగా సుధాకర్,యస్.రాయవరం మండల అధ్యక్షులు పప్పల శివ,కోటఉరట్ల మండల అధ్యక్షులు సింగంపల్లి శ్రీనివాస్,పాయకరావుపేట టౌన్ అధ్యక్షులు ఆచంట నూకరాజు, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి పల్లి దుర్గ,నారపురెడ్డి పద్మావతి,జగ్గన్నదొర,నల్లల రత్నాజీ,తుమ్మల గణేష్, ఇంజరపు సూరిబాబు వినోద్ రాయల్స్,కోసూరి నాని,నాగమల్లి,యహెూన,నాగేశ్వరరావు,పొట్నూరు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చేయి చేయి కలుపుదాం.. లెప్రసీని నిర్మూలిద్దాం

### వైద్యాధికారిణి అంబిక

**దుంబ్రిగుడ,ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్:-** కుష్టు వ్యాధి ఏ ఒక్కరికి కూడా శోకకుండా ఉండేందుకుగాను ప్రతి ఒక్కరూ భాగస్వాములై చేయి చేయి కలుపుతూ కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని దుంబ్రిగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి అంబికా రమణి కోరారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన నిర్వహణ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన దుంబ్రిగుడ లోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, గిరిజన సంక్షేమ శాఖ బాలికల పాఠశాలలో గురువారం ఇక్కడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎం పీ హెచ్ ఈ వో సౌరి ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి నిర్మూలన అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా పాల్గొన్న వైద్యాధికారిని మాట్లాడుతూ కుష్టు వ్యాధి సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయా పాఠశాలల విద్యార్థినులకు ఆమె సూచించారు. శరీర అవయవాల్లో స్పర్శ లేని మచ్చలు ఏర్పడినట్లయితే నిర్లక్ష్యం వహించకుండా వైద్యులను ఆశ్రయించి వ్యాధి నిర్మూలన వైద్య చికిత్సలను అందిపుచ్చుకోవాలన్నారు. కుష్టు వ్యాధి వ్యాప్తి చెందుతున్నట్లు వ్యాధి నిర్ధారణ ద్వారా తెలిస్తే మొదటి దశలోనే అవసరమందులను వినియోగించుకుని నిర్మూలన చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు సంబంధించి ఎం డి టి మందులను అందించి వ్యాధి నిర్మూలనకు చర్యలు తీసుకుంటామని ఆమె చెప్పారు. కాగా ఇక్కడి కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో నిర్వహించిన అవగాహన సదస్సులో పాఠశాల బాలికలు " స్పర్శ" అనే నామదేయంతో అక్షర అల్లికల ద్వారా వినూత్న రీతిలో ఏర్పాటుచేసిన కార్యక్రమం చూపరులకు ఎంతగానో ఆకట్టుకుంది. అలాగే బాలికల పాఠశాలలో కుష్టు వ్యాధి నిర్మూలనపై బాలికలతో ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ రత్నం, హెల్త్ సూపర్వైజర్ సింహాద్రి, ఆప్తమిక్ అసిస్టెంట్ అప్పారావు, దుంబ్రిగుడ సబ్ సెంటర్ హెల్త్ అసిస్టెంట్ శెట్టి స్వామి, కేజీబీవీ పాఠశాల అధ్యాపక సిబ్బంది కమ్మిడి కృష్ణకుమారి, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## టీడీపీ విజయమే లక్ష్యంగా పని చేయాలి

### - 5న చంద్రబాబు బహిరంగ సభను విజయవంతం చేయండి
### - జిల్లా టీడీపీ అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు




దేవరాపల్లి / కె.కోటపాడు, ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ : ఈనెల 5న మాడుగుల నియోజకవర్గం పరిధిలోని కె.కోటపాడు మండలం చంద్రయ్యపేటలో జరుగు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు జిల్లాలో ఉన్న నియోజకవర్గ ఇన్చార్జీలు కృషి చేయాలని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు పిలుపు నిచ్చారు. మండలంలోని కూండ్రపువానిపాలెంలో గురువారం ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు , క్లస్టర్ ఇన్చార్జిల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చంద్రబాబు బహిరంగ సభ ఏర్పాట్లు పూర్తిగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, కోన రవికుమార్ లకు పార్టీ బాధ్యతలు అప్పగించిందన్నారు. పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాల నుండి రెండు లక్షలకు తక్కువ కాకుండా జన సమీకరణ చేయాలన్నారు. ఇందుకోసం ఇప్పటి నుండే పార్టీ కార్యకర్తలను సన్నద్ధం చేయాలని ఆయన కోరారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో అనకాపల్లిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు క్లీన్ స్వీప్ చేయడానికి ఈ బహిరంగ సభ నాంది పలకాలని అన్నారు. అనంతరం కె. కోటపాడు మండలం చంద్రయ్యపేట (చౌడువాడ) గ్రామాల్లో జరుగు సభా స్థలిని నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు పీలా వెంకట సత్యనారాయణ , కేఎస్ఎన్ రాజు , గండి బాబ్జి , గవిరెడ్డి రామానాయుడు , ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు , నియోజకవర్గ ఇన్చార్జిలు పి వి జి కుమార్ , ప్రగడ నాగేశ్వరరావు , తాతయ్య బాబు , పైలా ప్రసాదరావు , దాడి రత్నాకర్ , జనసేన నాయకులు పిఎస్ఎన్ రాజు రాయపరెడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

17వ సూర్య
శ్రీకాకుళం


# సహకరించని సహారా.. ఖాతాదారుల నిరసన

## తమ డిపాజిట్లు తిరిగి చెల్లించాలని డిమాండ్




**నరసన్నపేట, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని సహార ఇండియా బ్రాంచ్ కార్యాలయం ఎదుట ఏజెంట్లు ఖాతాదారులు నిరసన తెలియజేశారు. గత కొంతకాలంగా ఖాతాదారులకు చెల్లించవలసిన మెచ్యూరిటీ డిపాజిట్లు చెల్లించకపోవడం, కాలాతీతం కావడంతో ఖాతాదారులు పలుమార్లు సహార ఇండియా బ్రాంచ్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేసినప్పటికీ సంస్థ స్పందించకపోవడంతో గురువారం పెద్ద ఎత్తున ఖాతాదారులు, ఏజెంట్లు సహారా కార్యాలయానికి చేరుకొని నిరసన తెలియజేశారు. అనంతరముపట్టణంలో ర్యాలీ నిర్వహించారు. సహారా సంస్థను నమ్మి పేద వర్గాల ప్రజలు పొదుపు చేసుకున్న డబ్బులు చెల్లించకపోవడం పై నిరసన వ్యక్తం చేసిన ఖాతాదారులు, ఏజెంట్లు.

# మీ సేవలు మరువలేనివి : జామి భీమ శంకర్రావు



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:** శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లఠ్కర్ బదిలీ పై విజయవాడ వెళ్లుచున్న సందర్భంగా డా. జామి భీమశంకరరావు మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా వీడ్కోలు పలుకుచూ జిల్లాకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంలో ప్రముఖ రచయిత్రి శ్రీమతి పత్తి సుమతి రచించిన అగ్ని ఖడ్గం అనే పుస్తకాన్ని మరియు స్వామి వివేకానంద రచనలను భీమశంకరరావు కలెక్టర్ గారికి అందజేశారు.

# అలరించిన సెలబ్రిటీ డ్యాన్స్ రియాలిటీ షో

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** జీ తెలుగు ప్రారంభించిన నాన్ఫిక్షన్ షో సూపర్ జోడీ. సెలబ్రిటీ డ్యాన్స్ రియాలిటీ షోగా ఘనంగా లాంచ్ చేసిన ఈ షో మొదటి మెగా లాంచ్ ఎపిసోడ్ అభిమానులను ఎంతగానో అలరించిందని .మరిన్ని అద్భుత ప్రదర్శనలతో రెండో ఎపిసోడ్ తో సూపర్ జోడీ షో ప్రేక్షకుల ముందుకు రాబోతోందని మీడియా ప్రతినిధి తెలిపారు. ప్రతి ఆదివారం ఎపిసోడ్లతో అలరించేందుకు సిద్ధమవుతున్న సూపర్ జోడీ రెండో ఎపిసోడ్ ఫిబ్రవరి 04న, ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రసారం కానున్నదని అన్నారు రెండో ఎపిసోడ్ ప్రేక్షకులను మరింత ఉర్రూతలూగించనుందని యాంకర్ ఉదయ భాను వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ షోకి అందాల తారలు మీనా, శ్రీదేవి విజయ్ కుమార్తో పాటు,కొరియోగ్రాఫర్ రఘు మాస్టర్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఆపరేషన్ వాలెంటైన్ ప్రమోషన్ లో భాగంగా సూపర్ జోడీ గ్రాండ్ లాంచ్కి మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ముఖ్య అతిథిగా హాజరై మరింత గ్లామర్ జోడించారన్నారు. ఈ ఎపిసోడ్ కొనసాగింపుగా ప్రసారం కానున్న రెండో ఎపిసోడ్లో మరో నాలుగు సెలబ్రిటీ జోడీలైన తనూజ-కృష్ణ, పింకీ-శివ, అంజనా- సంతోష్, దిలీప్-యష్మి ఆకట్టుకునే ప్రదర్శనలతో గ్రాండ్ ఎంట్రీ ఇవ్వనున్నారన్నారు.

# వైయస్సార్ భీమా అందజేసిన సర్పంచ్ శంకర్



**నరసన్నపేట, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణం వీర్నాయుడు కాలనీ చెం దిన కత్తుల చక్రధర్ ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులు కత్తుల రాజులు (మణి)కు ప్రభుత్వం మంజూరు చేసిన వైయస్సార్ భీమా లక్ష రూపాయలను గ్రామ పంచాయతి కార్యాలయంలో అంద జేసిన నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బూరల్లి శంకర్. ఈ కార్యక్ర మంలో పంచాయితీ ఈ ఓ సవర చిన్నారావు, వార్డ్ సభ్యులు నేతింటి సిం హాచ లం, ఎంపీటీసీ నాగవంశం శ్రీనివాస్, సచివాలయం సిబ్బంది సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

# వృద్ధునకు పెన్షన్ అందజేసిన డీఆర్డీఏపీడీ



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:** శ్రీకాకుళం పట్టణం బాబాజీ తోట నాలుగో వార్డ్ లో 90 సంవత్సరాలు నిండిన పొదుగు ముత్యాల రావుకు వైయస్సార్ పెన్షన్ కానుక 3000 రూపాయల వృద్ధాప్య పింఛను అందజేసిన డిఆర్డిఏ పిడి డి. విద్యాసాగర్, ఈ కార్యక్రమంలో ఏపీఓ దొర, వివో వైకుంఠరావు, ఏపీ ఆన్లైన్ డిసి వెంకట్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల శ్రేయస్సే తెలుగుదేశం పార్టీ ధ్యేయం

## మాజీ శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో ఆదివారం పేట వీధుల్లో పర్యటించిన మాజీ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి. ఈ సందర్భంగా కార్మికుల ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో కార్మికులకు ఆదరణ వంటి పథకాలతోపనిముట్లు అందజేయడం జరిగిందని, అన్ని వర్గాల కార్మికులకు చేయూతనందించే కార్యక్రమాలను చంద్రబాబు చేపట్టారని, కార్మికుల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేసిందని, వారి సంక్షేమమే ధ్యేయంగా పని చేసిందని, భవన నిర్మాణ కార్మికుల జీవన విధానాన్ని ఈ ప్రభుత్వం కాల రాసిందని, ఇసుక అక్రమ అమ్మకాలు తెరలేపి భవన నిర్మాణ కార్మికుల కడుపు కొట్టిందని ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా టిడిపి జనసేన ఉమ్మడి మేనిఫెస్టో లో పొందుపరిచిన అంశాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. వైసిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తూరు తహసీల్దార్‌గా యంవివి ప్రసాద్ నియామకం

**కొత్తూరు, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** కొత్తూరు తహసీల్దార్ గా యం వి వి ప్రసాద్‌ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లట్కార్ ఉత్తర్వులు జారీ చేశారు. పూర్వపు విశాఖపట్నం జిల్లా మాకవరపాలెం తహసీల్దార్ గా పనిచేస్తూ బదిలీ పై కొత్తూరు వస్తున్నారు. నేడో రేపో తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిసింది, సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా పూర్వపు విశాఖపట్నం జిల్లా నుంచి 40 మంది తహసీల్దార్ల ను శ్రీకాకుళం జిల్లా కు బదిలీ చేశారు.

# యువశక్తి కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన



**నరసన్నపేట, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణం సత్యవరం జంక్షన్ వద్ద పైడితల్లి అమ్మవారి రోడ్డులో శ్రీ యువ శక్తి యువజన సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య మరియు ఎంపీపీ ఆరంగి మురళీధర్, జెడ్పీటీసీ చింతు రామారావు, పిఎసిఎస్ అధ్యక్షులు పొన్నాన దాలినాయుడు వైఎస్ ఎంపీపీ పాగోటి రాజారావు పొందర కార్పొరేషన్ చైర్మన్ రాజాపు అప్పన్న, నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బురెల్ల శంకర్, పట్టణ పార్టీ అధ్యక్షులు పోట్నూరు సాయిప్రసాద్, వార్డు సభ్యులు పోట్నూరు క్రిష్ణ ప్రసాద్, ముద్దాడ అప్పలనాయుడు, సీర లక్ష్మీనారాయణ, తమడాన బాలకృష్ణ, అందవరపు పాపారావు , పసుపురెడ్డి సూరిబాబు, ఎంపీటీసీ డేవిడ్, దూకులపాడు సర్పంచ్ అల్లు అసిరినాయుడు పంచాయతీ ఈవో సవర చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ తైక్వాండో పోటీలకి ఎంపికైన సాక్షిత్

## - జిల్లా కలెక్టర్ అభినందన

## - విజేతగా తిరిగిరావాలని ఆకాంక్ష

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని రాయ్ పూర్ వేదికగా ఈ నెల 2వ తేది నుంచి 4వ తేది వరకూ జరుగనున్న 37వ జాతీయ సబ్ జూనియర్ కొర్గీ చాంపియన్ షిప్ పోటీలకి శ్రీకాకుళం నగరానికి చెందిన జామి సాక్షిత్ ఎంపిక కావడం పట్ల జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠ్కర్ అభినందించారు. ఇటీవల నంద్యాలలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో సాక్షిత్ సత్తా చాటి గోల్డ్ మెడల్‌ను సాధించి జాతీయ స్థాయి పోటీలకి ఎంపికయ్యాడు. పోటీలలో పాల్గొనేందుకు బయలుదేరే ముందు శ్రీకాకుళం జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠ్కర్ కలిసిన సందర్భంగా ఆయన సాక్షిత్ ను అభినందించారు. జాతీయ స్థాయి పోటీలో కూడా రాణించి జిల్లాకి పేరు ప్రతిష్టలను తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. చిన్న తనంలోనే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే స్థాయికి సాక్షిత్ ఎదగడం పట్ల అభినందించారు.



భవిష్యత్ లో కూడా మరిన్ని పోటీలలో పాల్గొని తల్లితండ్రులకి, కోచ్ లకి ,జిల్లాకి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జాతీయ స్థాయి పోటీలకి ఎంపికైన సాక్షిత్ కి జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠ్కర్ తో పాటు శ్రీకాకుళం జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రతినిధులు తైక్వాండో శ్రీను, నౌపడ విజయ్ కుమార్ ,వైశ్యరాజు మోహన్, గిడుతూ రి వెంకటేశ్వరరావు, ఎం.సుధీర్ వర్మ, బలభద్రుని రాజా, డా.కంఠ వేణు, గురుగుబెల్లి ప్రసాద్, బెవర జ్యోతి ప్రసాద్, వాండ్రింగి శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

# చిట్స్, చీటీల పేరుతో కుంటిభద్ర నుంచి వ్యక్తి సుమారు 5కోట్లతో పరార్?

## - లబోదిబో మంటున్న కొత్తూరు కుమ్మర్లు

## - సేవా ముసుగులో పరిచయాలు పెంచుకొని మొత్తం చుట్టేసి ప్రజలకు కుచ్చు టోపీ

## - మోసపోయిన వారిలో ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్

**కొత్తూరు, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** చిట్స్ , చీటీలు డైలీ కలెక్షన్ పేరు తో ప్రజలతో పరిచయాలు పెంచు కొని వారివద్ద నుంచి సుమారు ఐదుకోట్ల రూపాయలతో కొత్తూరు మండలం కుంటి భద్ర గ్రామం నుండి ఓ వ్యక్తి ప్రజలకు కుచ్చు టోపీ పెట్టి పరారయ్యడు. మోసపోయిన వారిలో ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ లో ఈ ప్రాంతం లో పనిచేస్తున్న ప్రముఖ డాక్టర్ కూడా ఉన్నారు. ఈయన అధిక మొత్తం లోవడ్డీకి ఇచ్చినట్లు విశ్వాసనీయ సమాచారం. కొత్తూరు కేంద్రం ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం ఇచ్చేందుకు ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి జిల్లావ్యాప్తంగా ఎటువంటి ఆర్థిక స్తొమత లేనివారికి ట్రస్ట్ తరుపున ఆదుకోవడం జరిగింది. ఈ ట్రస్ట్ ద్వారా పరారైన వాని స్వగ్రామం కుంటిభద్ర, తో సహా మండల కేంద్రమైన కొత్తూరు లో పలువురితో పరిచయాలు పెంచుకొని చిట్స్ చీటీల వ్యాపారం ప్రారంభించారు. వ్యాపారంలో పరిచయాలు పెరిగిన తర్వాత అధిక వడ్డీ ఇస్తామని చెప్పి వేల నుండి లక్షల నుంచి కోట్లు వరకు అప్పు తీసుకొని కొన్నిరోజులు క్రమం తప్పకుండ వడ్డీ చెల్లిచేవాడు. కొత్తూరు లో కొంతమంది తో చిట్స్ వేసాడు. చిట్స్ కాలపరిమితి పూరైనా తర్వాత పాట దారులకు సొమ్ము చెల్లించకుండా మూడు రూపాయల వడ్డీ ఇస్తానని చెప్పి మళ్ళీ వారితో చిట్ ప్రారంభించి పాత సొమ్ముకు వడ్డీ పోయి మిగిలిన సొమ్ము ప్రతీ నెల వసూలు చేసి మొత్తం సొమ్ముకు టెండర్ పెట్టి పరారయ్యడు. ఈ విధంగా కాకుండా అధిక వడ్డీ ఇస్తానని చెప్పి మెడికల్ షాపులు, రైతులు, కొంతమంది చిట్స్ వ్యాపారుల వద్దనుంచి సుమారు మూడుకోట్ల రూపాయలవరకు తీసుకొన్నట్లు శ్వాసనీయ సమాచారం. ట్రస్ట్ సభ్యులు ప్రతీ నెల ఇచ్చే చందాలు సుమారు పదిహేను లక్షల రూపాయలు కూడా టెండర్ పెట్టినట్లు తెలిసింది. పరారైన వ్యక్తి తో కుంటిభద్ర , కొత్తూరు లో ముగ్గురు వ్యక్తులతో అత్యంత సన్నిహిత సంభంధాలు ఉన్నట్లు ప్రచారంలో ఉంది. ఈ పరారీ సంఘటన లో కొత్తూరు కుమ్మర్లు తీవ్రంగా నష్టపోయినట్లు సమాచారం.

# స్మశాన వాటికలో బోరుబావికి శంకుస్థాపన



**రణస్థలం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం రణస్థలం పంచాయతీ బండి పాలేం గ్రామం లో ఎన్నో ఏళ్ల కల నెరవేరింది. గురువారం బండి పాలేం స్మశానవాటికలో బోరు బావికి రాష్ట్ర సర్పంచుల సంఘ ఆర్గనైజేషన్ సెక్రటరీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట బానోజి నాయుడు శంకుస్థాపన చేసి గ్రామ ప్రజల చిరకాల కోరికను నెరవేర్చారు. అందుకు గ్రామ ప్రజలు సర్పంచ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మజ్జి వెంకట రమణ, ఎక్స్ సర్పంచ్ మహాదాసు రమణయ్య, ఎక్స్ ఎంపీటీసీ జనార్ధన, గొర్లె హరి, కరిమజ్జి అప్పల నాయుడు, కరిమజ్జి చిన సత్యం, వార్డ్ మెంబర్లు లంక రామారావు, పెంటయ్య, లంక రమణ, సూరి, చంటి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ మనజీర్ జీలానీ సమూన్‌కు ఘన స్వాగతం :జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ గా నియమితులైన మనజీర్ జీలానీ సమూన్ కు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ ఘన స్వాగతం పలికారు. గురువారం శ్రీకాకుళం పట్టణానికి చేరుకున్న ఆయనకు ఘన స్వాగతం పలికిన వారిలో టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డిఆర్ఓ ఎం. గణపతిరావు, ఆర్డీఓలు డాక్టర్ యస్. భరత్ నాయక్, సి. హెచ్. రంగయ్య, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల్లో తెలుగుదేశం పార్టీకి ఆదరణ

**పలాస, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గం మందస మండలం చీపి గ్రామ పంచాయతీ కి చెందిన దాలసిరి,పుట్టురు, బొందికారి గ్రామాలకు చెందిన సుమారు 90 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు పలాస నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి గౌతు శిరీష ఆధ్వర్యంలో బొందికారి గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె పల్లెకు తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా వీరంతా టిడిపి లో చేరారు. ఈ సందర్భంగా శిరీష గారు మాట్లాడుతూ వైసీపీ నేతలకు అధికార వ్యామోహం తప్ప అభివృద్ధి పట్టదని ఆరోపించారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి శూన్యం అని పేర్కొన్నారు. టిడిపి అధికారం చేపట్టిన వెంటేనే గిరిజన ప్రాంతాల్లో పాడైపోయిన రోడ్లు బాగు చేస్తామని,చీపి నుంచి బుడంబో వెళ్లే దారిలో ఉన్న గెడ్డ పై బ్రిడ్జి నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. మీరు ఎవరికి బయపడ వద్దు అని, ప్రతీ విషయంలో మీకు అందుబాటులో ఉంటానని గౌతు శిరీష హామీ ఇచ్చారు. చీపి గ్రామ పంచాయతీ లో ప్రజలు నమ్మకంతో పెద్దయెత్తున పార్టీలో చేరడం, పార్టీకి మరింత బలం చేకురిందని అన్నారు.రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమంతో ముందుకు వెళ్తామని,గిరిజనులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని హమీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ గతంలో మేమంతా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ వైసీపీ లో చేరాము అని గత ఎన్నికల్లో వైసిపికి ఓటు వేసామని ఈ ఐదేళ్లలో గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధికి దూరం అయ్యామని అవేదన వ్యక్తం చేసారు. ఈ సారి కలిసి కట్టుగా శిరీష గారిని



గెలిపించి తీరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భావన దుర్యోధన, క్లస్టర్ ఇంచార్జిలు దాసరి తాతారావు, తమిరి భాస్కరరావు,యూనిట్ ఇంచార్జిలు రట్టి లింగరాజు, దొంకురు తిరుపతి, రాజాన మహేష్,బమ్మిడీ కర్రయ్య, లబ్బ రుద్రయ్య, సవర లఖియా, సవర శంకర్, చౌదరి మురళి, ముదుముంచి నవీన్ కుమార్,ముంజేటి చంద్రశేఖర్, దేబాసిస్ పండా,కరగాన వాసు,సాలీనా భీమారావు,బేసి ఈశ్వరరావుహరీష్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ ఆసరా 4వ విడత సంబరాలు విజయవంతం చేద్దాం

## సన్నాహక సమావేశంలో యువ నాయకులు ధర్మాన కృష్ణ చైతన్య

**నరసన్నపేట, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** ఈ నెల 4 తేదిన నరసన్నపేట పట్టణంలో జరగనున్న వైయస్సార్ ఆసరా 4 వ విడత సంబరాల కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని లిరాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. నరసన్నపేట మేజర్ పంచాయతీ కార్యాలయంలో జరిగిన 4 వ విడత వైయస్సార్ ఆసరా సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వైయస్సార్ ఆసరా సంబరాలు కార్యక్రమంలో ఆసరా లబ్ధిదారులందరిని భాగస్వామ్యం చేయాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్, జెడ్పీటీసీ చింతు రామారావు, పిఎసిఎస్ అధ్యక్షులు పొన్నాన దాలినాయుడు, సుడా చైర్మన్ కోరాడ చంద్రభూషణ గుప్త, పొందర కార్పొరేషన్ చైర్మన్ రాజాపు అప్పన్న, వైస్ ఎంపీపీ పాగోటి రాజారావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు బగ్గు రమణయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు పోట్నూరు సాయిప్రసాద్, పట్టణ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు బుద్దల రాజశేఖర్, మేజర్ పంచాయతీ సర్పంచ్ బురెల్ల శంకర్, ఉప



సర్పంచ్ సాసుపల్లి క్రిష్ణ బాబు, మరియు వార్డు సభ్యులు, సర్పంచులు ఎంపీటీసీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిశ్రమలు వస్తేనే రాష్ట్రం అభివృద్ధి

## టీడీపీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్

**పలాస, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చేయాలనే ఉద్దేశంతో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 55 వేల ఎకరాలను అటు రైతులు, ఇటు ప్రభుత్వం నుంచి భూములను సేకరించారని, రాజధాని నిర్మాణం జరిగి ఉంటే ఈ సమయానికి చుట్టూ ప్రక్కల ప్రాంతాల్లో ఎన్నో పరిశ్రమలు ఏర్పడి ఎంతో మంది యువతకు ఉపాధి అవకాశాలు కలిగి ఉండేవని టీడీజీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. గురువారం పలాస టీడీపీ కార్యాలయం ఆవరణలో ప్రొఫెసనల్ వింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ రాజధాని అంటే కార్యాలయాలు కాదు.. పరిశ్రమలను నెలకొల్పినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతున్నారు. అమరావతి పూర్తి చేసి ఉంటే 5 లక్షల ఉద్యోగాలు వచ్చేవని అన్నారు. చంద్రబాబునాయుడు హయాంలో 11 సెల్ఫోన్ కంపెనీలు, హెచ్.సి.ఎల్ కంపెనీ తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేశారని, ఆ పరిశ్రమ నెలకోల్పుంటే 15 లక్షల ఉద్యోగాలు వచ్చేవని అన్నారు. కాని వైసీపీ ప్రభుత్వం రాష్ట్రానికి కంపెనీలు రాకుండా అడ్డుకుంటున్నాయన్నారు. ఉద్యోగాలు రావాలంటే రాజధాని నిర్మాణం తప్పనిసరి అన్నారు. పరిశ్రమలు ఏర్పాటుకు స్థలంతో పాటు నాణ్యమైన విద్యుత్, రోడ్లు సదుపాయం కల్పించాల్సి ఉంటుందన్నారు. అందుచేతనే రాజధాని నిర్మాణ సమయంలో వేల ఎకరాల్లో భూములు సేకరించాల్సి ఉంటుందన్నారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా మాట్లాడుతూ టీడీపీ హయాంలో జీడిపిక్కల బస్తా 14వేలు ఉంటే వైసీపీ ప్రభుత్వంలో కేవలం 7వేల రూపాయలకు ధర పడిపోయిందన్నారు. ఆఫ్షోర్ రిజర్వాయరు 10శాతం కూడా పనులు చేయకపోయారన్నారు. తాము అధికారంలోకి వస్తే ఇచ్ఛాపురం, పలాస ప్రాంతాల్లో జీడి, కొబ్బరి బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.” మంత్రి డా.సీదిరి అప్పలరాజు హయాంలో పలాస, వజ్రపుకొత్తూరు మండలాలకు సాగునీరు అందించలేకపోయారన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రతి ఏడాది వంశధార జలాలను రైతులకు అందించడం



జరిగిందన్నారు. కిడ్నీ వ్యాధితో ఉద్దాన ప్రాంతమంతా బాధపడుతున్న తరుణంలో 237 గ్రామాల్లో ఎన్టిఆర్ సుజల స్రవంతి పథకం ద్వారా శుద్ధజలం అందించడం జరిగిందన్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే శివాజీ మాట్లాడుతూ నా హయాంలో రిజర్వాయరును కళింగదళ్, డబరిసింగ్, దామోదరసాగర్ రిజర్వాయరులు నిర్మాణం జరిపి రైతులకు సాగునీరు అందించడం జరిగిందన్నారు. అదే విధంగా ఆఫ్షోర్ రిజర్వాయరు పూర్తి చేసేందుకు గెడ్డం దీక్ష ం చేపట్టి నిధులు మంజూరు చేయించి 50 శాతం పనులు పూర్తి చేశామన్నారు. నేడు వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క రిజర్వాయరుకు ఆధునీకరణ పనులు కూడా చేపట్టలేదన్నారు. కార్యక్రమంలో వజ్జి బాబూరావు, వి.విఠల్, దువ్వాడ హేంబాబుచౌదరి, టంకాల రవిశంకర్ గుప్తా, గాలి క్రిష్ణారావు ప్రొఫెసనల్ యువత పాల్గొన్నారు.

# పిల్లలకు మంచి పోషకాహారం అందించాలి

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసినాయుడు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశమ మేరకు శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జునైద్ అహ్మద్ మౌలానా సూచనపై నేడు కార్యదర్శి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు సీనియర్ సివిల్ జడ్జి ఆర్ సన్యాసినాయుడు అరసవల్లిలోని బాలసదన్ మరియు శిశు గృహాలు సందర్శించారు ఈ కార్యక్రమంలో జడ్జి గారు మాట్లాడుతూ బాలలకు మంచి పోషక ఆహారం అందేటట్టు చూడాలని వారు ఉండే పరిసరాలు అత్యంత పరిశుభ్రంగా ఉంచాలని పిల్లలను అత్యంత జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు తెలిపారు ఈ కార్యక్రమంలో బాలసదన్ సూపరింటెండెంట్ పుణ్యవతి మ్యాట్రిన్ సుజాత శిశు గృహ మేనేజర్ నరేష్ సోషల్ వర్కర్ రాంబాబు బాలసదనలోని విద్యార్థిని విద్యార్థుల ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# ఇందిరమ్మ కాలనీ స్థలాల ఆక్రమణల అధికార పార్టీ నాయకుల హస్తం!

**- ప్రభుత్వ హెచ్చరిక బోర్డులనుపక్కనపెట్టి**
**- ప్రభుత్వ స్థలాలు కబ్జా**
**- రెవిన్యూ యంత్రాంగానికే చుక్కలు చూపిస్తున్న భూకబ్జాదారులు**



**బొబ్బిలి, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** ఇందిరమ్మ కాలనీలో భూకబ్జాలపై గతంలో స్పందించిన రెవెన్యూ యంత్రాంగం ఏదైతే ప్రభుత్వ స్థలాలను కబ్జాలకు గురయ్యాయో అటువంటి స్థలాలపై ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. వాటిని కొంతమంది భూకబ్జాదారులు అధికార పార్టీ నాయకులు పేర్లు చెప్పుకొని ఆ యొక్క ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను పక్కనపెట్టి యధాతథంగా ఇళ్ల కట్టడాలు చేపడుతున్నారని. ప్రభుత్వం ఇచ్చిన స్థలం కంటే మరికొంత ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి పెద్ద పెద్ద భవనాలను నిర్మిస్తున్నారని. భూ కబ్జాదారులు బరితెగించి బిల్డింగ్ ఇన్స్పెక్టర్ కు మామూలు చెల్లించి అధికార పార్టీ చోటా నాయకుల అండదండలతోఇళ్ల స్థలాల ఆక్రమణదారులు రెవెన్యూ మరియు మున్సిపల్ యంత్రంగాలకే చుక్కలు చూపెడుతున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ ఆరోపించారు. గురువారం పత్రిక ప్రకటనలో మాట్లాడుతూప్రభుత్వ హెచ్చరిక బోర్డులను తొలగించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గతంలో ఇందిరమ్మ కాలనీలో నిర్వహించిన సర్వే అధికార పార్టీ నాయకుల కనుసనల్లోనే జరిగిందని. ఇందిరమ్మ కాలనీ లో జరిగినటువంటి భూ కబ్జాలపై త్వరలో కోర్టు ను ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న. సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# డిఎస్సీలో అప్రంటీస్ అమలు చేసే విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

**: ఎపిటిఎఫ్**




**బొబ్బిలి, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ నియామకాలలో అప్రంటీస్ విధానాన్ని ప్రవేశపెట్టే ఆలోచనను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని ఇలాంటి అన్యాయంగా, అసమంజసమైన ప్రభుత్వ నిర్ణయాన్ని ఎపిటిఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా నాయకులు జె సి రాజు డిమాండ్ చేశారు. గురువా రం స్థానిక ఎపిటిఎఫ్ కార్యాలయంలో జిల్లా కౌన్సెల్ సమావేశాలకు సంభందించి మండల భాద్యులకు సమావేశాన్ని గౌరవ అధ్యక్షులు బంకురు జోగినాయుడు నిర్వహించారు. ఈ సమావేశంలో జె సి రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు సమిష్టిగా సుదీర్ఘపోరాటాలు చేసి అప్రంటీస్ విధానాన్ని రద్దు చేయించుకున్నామని, మరల ప్రస్తుత ప్రభుత్వం అనాలోచితంగా, అన్యాయంగా అప్రంటీస్ విధానాన్ని అమలు చేయాలని భావించటం భావి ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. రాష్ట్రంలో వివిధ యాజమాన్యాల్లో 23 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే మెగా డియస్సి ప్రకటిస్తామని చెప్పి కంటితుడుపు చర్యగా కేవలం 6100 ఖాళీలు భర్తీకి చర్యలు తీసుకోవడం నిరుద్యోగ ఉపాధ్యాయులను మోసం చేయటమే నని అన్నారు. బొబ్బిలి మండల శాఖ అధ్యక్షులు సిహెచ్ జె ప్రవీణ్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న బకాయిలు మొత్తం విడుదల చేయాలని డిమాండ చేశారు. కార్యక్రంలో మండల భాద్యులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన తాసిల్దార్‌కు ఘనంగా వీడ్కోలు



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** మండల తాసిల్దార్ ఇమంది భాస్కర రావు విశాఖపట్నం జిల్లాకు బదిలీ కావడంతో ఉప తాసిల్దార్ లావణ్య, ఉద్యోగ సిబ్బంది తాసిల్దార్ కార్యాలయంలో గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు. 18 నెలలపాటు తాసిల్దార్ గా విధులు నిర్వర్తించిన భాస్కరరావు విధుల నిర్వహణలో నిజాయితీగా, పారదర్శకంగా సేవలను అందించారని ఉప తాసిల్దార్ లావణ్య ప్రశంసలతో ముంచెత్తారు. ఏడాదిన్నర కాలంలో భూముల రీ సర్వే తో పాటు పలు కార్యక్రమాల్లో తనకు సహకరించిన ఉద్యోగ సిబ్బందికి రిచేత ధన్యవాదాలు అని ఈ సందర్భంగా తాసిల్దార్ భాస్కరరావు అన్నారు. అనంతరం తాసిల్దార్ భాస్కరరావుకు ఉప తాసిల్దార్ లావణ్య తో పాటు రెవిన్యూ సిబ్బంది, వీఆర్వోలు దుస్సాల్వాలతో ఘనంగా సత్కరించారు.

## బాడంగిలో 8వ తేదీన నారాలోకేష్ బహిరంగ సభ స్థలం పరిశీలన



**బాడంగి, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని బిఎస్ఎన్ఎల్ టవర్ ఎదురుగా ఈనెల 8వ తేదీన టిడిపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బహిరంగ సభ నిర్వహించుటకుస్థలం పరిశీలనా గురువారం బొబ్బిలి నియోజకవర్గం టిడిపి పార్టీ ఇంచార్జ్ బేబీ నాయన చేశారు సుమారుగా రెండు లక్షల మంది బహిరంగ సభలో పాల్గొనటానికి వీలుగా ఉండేటటువంటి విశాలమైన స్థలమును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు టిడిపి పార్టీ మండల అధ్యక్షులు తెంటు రవి బాబు వైస్ ఎంపీపీ టు సింగిరెడ్డి భాస్కరరావు టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు టిడిపి పార్టీ మండల కార్యదర్శి ఎల్ సత్యం బాడంగి ఎంపీటీసీ దేవరపల్లి శ్రీనివాసరావు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టిడిపి పార్టీనాయకులు పాల్గొన్నారు

# రక్తదానం - ప్రాణదానం

**స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శంబంగి**



**బొబ్బిలి, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని బొబ్బిలి ఎమ్మెల్యే శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు సూచించారు. గురువారం బొబ్బిలి పట్టణంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో రక్త దానం చేసేందుకు గోకుల్ ఇంజనీరింగ్ కళాశాల చెందిన బి.ఫార్మసీ, డి. ఫార్మసీ విద్యార్థులు పాల్గొని రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు చేసే రక్తదానం ఎందరికో ప్రాణదానమని ఆయన పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలకు, ప్రమాదాలకు గురైన వారికి, వివిధ వ్యాధిగ్రస్తులకు మీరు దానం చేసే రక్తం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదర్, శశి భూషణ్ రావు,ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్యులు రామ్ నరేష్, జెసిఎస్ కన్వీనర్ దామోదర్ గోకుల్ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్, వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు ద్వారా 31 యూనిట్ల రక్తం సేకరణ



**బొబ్బిలి, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** బొబ్బిలి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో,బొబ్బిలి ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో, ఏర్పాటుచేసిన మెగా బ్లడ్ క్యాంప్ విజయవంతం అయింది.మొత్తం 31 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు బ్లడ్ బ్యాంకు ప్రతినిధి చప్ప సుధాకర్ తెలియజేశారు.బొబ్బిలి స్థానిక శాసనసభ్యులు శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఉదయాన్నే బ్లడ్ డొనేషన్ క్యాంపును లాంఛనంగా ప్రారంభించారు.గోకుల్ కళాశాల చైర్మన్ డాక్టర్ బొట్టా వెంకటరమణ సౌజన్యంతో,గోకుల్ కళాశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేశారు.గోకుల్ కాలేజీ ఆఫ్ ఫార్మసీ నుండి 120 మంది విద్యార్థులు (గర్ల్స్ బాయ్స్ ),గోకుల్ కాలేజీ ఆఫ్ నర్సింగ్ నుండి 20 మంది విద్యార్థులు (గర్ల్స్) ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఫార్మసీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ అప్పల రాజు, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సుమిత్ర దగ్గరుండి విద్యార్థులను తీసుకువచ్చి, బ్లడ్ డొనేషన్ క్యాంపును విజయవంతం చేశారు. ఎక్కు వగా గర్ల్స్ ఈ కార్యక్రమంలో పాల్గొని,బ్లడ్ డొనేషన్ చేసి,అందరికీ ఆదర్శంగా నిలి చారు. బ్లడ్ డొనేషన్ చేసినటువంటి విద్యార్థులకు సిహెచ్సి సూపరింటెండెంట్ గేదెల శశిభూషణరావు సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం భూపతి చిన్ననాయుడు (టీచర్ ),సతీష్ (టీచర్) తెంటు విమలాదేవి (హెచ్ఓడి),ఈ సాయి కిరణ్ (వెటర్నరీ హెచ్ఓడి) తదితరులు పాల్గొన్నారు. విజయనగరం జిజిహెచ్ నుండి వచ్చిన డాక్టర్ వీణ,డాక్టర్ చైతన్య, టెక్నీషియన్ అప్పలనాయుడు తదితరులు పరీక్షలు జరిపించి,రక్తాన్ని సేకరించారు. స్టూడెంట్స్ కోఆర్డినేటర్స్ గా థర్డ్ ఇయర్ ఫార్మసీ విద్యార్థులు మరియు ఫోర్త్ ఇయర్ విద్యార్థులైన కర్రి తన్మయి,ఎస్ వసుంధర,ఎం సౌజన్య,జె లోహిత్,బి బిందు,కే అభిమన్య తదితరులు పాల్గొన్నారు.

# సూర్య విజయనగరం

## భవనం నిర్మాణం నాకు బేబీ నాయనా విరాళం



**బొబ్బిలి, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** శేషగిరి విజ్ఞాన కేంద్ర నిర్మాణ నిమిత్తం బొబ్బిలి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి శ్రీ బేబీ నాయన గారు ఒక టన్ను ఐరన్ కోసం అవసరమైన ఆర్థిక సహాయం అందించారు. ఈ మేరకు ఆయన గురువారం యూటీఎఫ్ నాయకులకు విరాళం అందించారు. అనంతరం బేబీ నాయనా కు యూటీఎఫ్ ప్రతినిధి విజయగౌరి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరికలు



**బాడంగి, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** మండలంలోని గూడెపువలస గ్రామం నుంచి వైకాపా పార్టీ కి చెందిన సుమారు 50 కుటుంబాలు మాజీ ఎంపీటీసీ ప్రతినిధి చల్లతిరపతినాయుడు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి గూడెపువలస గ్రామంలో మాజీ శాసనసభ్యులు లక్షుంనాయుడు, బొబ్బిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బేబినాయన సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగింది వారందరికీ లక్షుంనాయుడు , బేబినాయన లు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి టీడీపీ లోకి సాదరంగా ఆహ్వానించారుఈ కార్యక్రమంలో బాడంగి మండలంనకు సంబంధించి మండల ముఖ్య నాయకులు కూడా పాల్గొనడం జరిగింది టిడిపి పార్టీలోకి చేరిన వారి లో మాజీ ఎంపీటీసీ ప్రతినిధిచల్ల.తిరుపతినాయుడు మాజీ వార్డు నెంబరుచల్ల.సత్యం ఎ విశ్వనాధరాజు ఎ గోవిందరాజుఎజర్ల.శ్రీనివాసరాజుచల్ల.సూర్యనారాయణ దేవ తోట. పాపారావు రావిపల్లి.సత్యనారాయణ కె.పోలిరాజు తదితరులు ఉన్నారు ముందుగా గ్రామస్తులు మేళ తాళాలతో పండగ వాతావరణం తలపించేలా లక్ష్మం నాయుడు, బేబీనాయన లను గ్రామానికి సాధారంగా ఆహ్వానించి మహిళలు నుదుట తిలకం దిద్ది హారతులు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు గూడెపువలస గ్రామంలో జైహో బీసీ సభను నిర్వహించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు బాడంగి మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు తెంటు రవి బాబు వైస్ ఎంపీపీ టు సింగిరెడ్డి భాస్కరరావు మాజీ ఎంపీపీ బొంతు త్రినాధ మండలంలో గల మాజీ తాజా ప్రజా ప్రతినిధులు టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య పార్వతీపురం

## ప్రతి గ్రామంలో సంపూర్ణ అభివృద్ధి



**పార్వతిపురం రూరల్, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రతి గ్రామం సంపూర్ణ అభివృద్ధి జరిగిందని, ప్రజల కోరిక మేరకు ప్రతి చోట సిసి రోడ్లు, కాలువలు నిర్మించమని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. గురువారం అయినా మండలంలోని ములగ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామ సర్పంచ్ మడక కృష్ణవేణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామానికి సంబంధించి 87 లక్షల పిఆర్ఐఏపి నిధుల కేటాయించి 150 మీటర్ల సిసి రోడ్డు తో పాటు కోనేరు గట్టుకు రక్షణ కూడా నిర్మాణ పనులు చేపట్టారు. అలాగే నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయనతోపాటు జడ్పిటిసి రేవతి, వైసిపి నాయకులు సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరితగతిన పూర్తికి చర్యలు



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా పట్టాలు మంజూరు చేసిన వారికి త్వరితగతిన ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసేందుకు చర్యలు చేపడు తున్నామని మండల తహ సిల్దార్ కార్యాలయం ఉప తహసిల్దార్ పెల్లూరి సత్యలక్ష్మి కుమార్ వెల్లడించారు. మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామ సచివాలయంలో గురువారం ఇళ్లు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈసందర్భంగా డిటి సత్యలక్ష్మీకుమార్ మాట్లా డుతూ గ్రామ సచివాలయాల పరిధిలో ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసిన మేరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను గ్రామ సచివాలయ సిబ్బంది నిర్దే శించిన సమయంలోగా పూర్తి చేయాల్సి ఉందని పేర్కొన్నా రు. ఈసందర్భంగా రిజిస్ట్రేషన్ స్థితిగతులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజల సౌక ర్యార్థం ప్రభుత్వ ఆదేశాలు, సూచనల మేరకు ప్రక్రియను పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్య క్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉప్పుల పెద కోటేశ్వరరావు, గ్రామ రెవె న్యూ అధికారి మాద లింగి ధనుంజయరావు, వాలం టీర్లు ముదిలి శంకర్రావు తది తరులు పాల్గొన్నారు.

# పాతపట్నం నుండి వైసీపీ మూడవ సారి హ్యాట్రిక్ సాధిస్తుంది

**వైసీపీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాస్**

**కొత్తూరు, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం లో మూడవ పర్యాయం వైసీపీ విజయం తో హ్యాట్రిక్ సాధిస్తుందని వైసీపీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు అన్నారు. పేద బడుగు వర్గాల ప్రజలు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పార్టీ విజయానికి తోడ్పడతాయని ఆయన అన్నారు. మెట్టూరు బిట్ 1లో గురువారం కార్యకర్తలు తో మాట్లాడుతూ ఈ విధంగా అన్నారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి వంశధార నిర్వాసితులకు ఇచ్చిన మాట ప్రకారం భాదితులకు అదనపు పరిహారం చెల్లించడం జరిగిందన్నారు.మహిళల ఆర్థికాభివృద్ధి కి తోడ్పడే సంక్షేమ పథకాలు అమలు చేయడం వలన వారు జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి కావాలని కోరు కొంటున్నారని బూర్లె అన్నారు. పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ని నియోజకవర్గం ప్రజలు గెలిపించాలని కోరారు. కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగు




ఆసరా కార్యక్రమానికి పెద్ద సంఖ్య లో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోంటి రమేష్ , నేరడి యంపిటిసి ప్రతినిధి బోర లక్ష్మణరావు, మంగి నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ వర్గాల ఉద్ధరణ తెదేపా తోనే సాధ్యమైంది

**- బీసీల మూలాలు టిడిపి పునాదులు**
**- తెదేపా రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ దేవ్**

**పార్వతీపురం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** బడుగు బలహీన వర్గాలకు రాజకీయ సామాజిక ఆర్థిక రంగాలలో సముచిత స్థానంతో పాటు ప్రత్యేక గుర్తింపు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే కలిగిందని పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు ప్రారంభ రోజు నుండే ఆయా వర్గాలకు సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని చేదరింపుని గుర్తించి సముచిత స్థానం కోసం పెద్దపీట వేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కురుపాం అసెంబ్లీ నియోజకవర్గం నుండి టికెట్ ఆశిస్తున్న వైరిచర్ల వీరేష్ దేవ్ స్పష్టం చేశారు. గురువారం ఉదయం కృప నియోజకవర్గ కేంద్రం కోట ప్రాంతంలో నియోజకవర్గస్థాయి తెలుగుదేశం పార్టీ బీసీ సదస్సును మాజీ మంత్రివర్యులు శత్రుచర్ల విజయరామరాజు అధ్యక్షతన మాజీ ఎంపీ వైరు చర్ల ప్రదీప్ దేవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చేపట్టారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ తోయిక జగదీశ్వరి ఐదు మండలాలకు చెందిన తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు నియోజకవర్గ పరిధిలోని అన్ని వర్గాల బీసీ పెద్దలు పాల్గొనగా ముఖ్యఅతిథిగా హాజరైన వీరేష్ దేవ్ మాట్లాడుతూ బీసీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి వికాసానికి తెలుగుదేశం పార్టీ కంకణబద్ధమై ఉంటుందని పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు అదే దామాషాలో ముందుకు వెళుతుందని గుర్తు చేశారు. రాజకీయ సామాజిక రంగంలో బీసీలకు పెద్దపీట వేయాలన్న ఆలోచనతో రిజర్వేషన్ల శాతాన్ని చట్టసభల్లో పెంచి రాజకీయ ప్రాతినిధ్యాన్ని అమాంతం బీసీలు పొందేలా తెలుగుదేశం పార్టీ చర్యలు తీసుకుందని మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కూడా ఆయా వర్గాల అన్ని కోణాల్లో అభివృద్ధి కోసం సంక్షేమ ఫలాలు వారికందే విధంగా ఎన్నో కార్యక్రమాలను అధికారంలో ఉండగా అమల్లోకి తీసుకువచ్చారని రాబోయే రోజుల్లో కూడా అదే ఫలితాలు అందాలని మినీ మేనిఫెస్టోలో మరిన్ని అంశాలను చేర్చినట్లు గుర్తు చేశారు.మహిళ లోకానికి రాజకీయ ప్రాతినిధ్యం పెరగాలని ఆలోచనతో రిజర్వేషన్ల శాతాన్ని చట్టసభల్లో పెంచిన ఘనత తెలుగుదేశం కే దక్కుతుందని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మభ్య పెట్టే విధంగా పాత పథకాలకు కొత్త పేర్లను క్రోడీకరించి ఆయా వర్గాలు పేరిట కార్పొరేషన్లను



ఏర్పాటు చేసి నామక వాస్తే విధంగా చైర్మన్ లను నియమించి వారికి పరిపాలన బాధ్యతలు అప్పగించకుండా కేవలం దిష్టిబొమ్మల చూశారని ఏ కార్పొరేషన్ కి రూపాయి కూడా నిధులు జమ చేయకుండా ప్రచార ఆర్భాటంగా మాత్రమే ఉపయోగించుకున్నారని ఆరోపించారు. ఎస్సీ ఎస్టీ బీసీ సబ్ ప్లాన్ నిధులను పక్కదో పట్టించి ఆయా వర్గాలకు ఏమి లబ్ధి చేకూరేలా చేయలేదని కల్లబొల్లి కబుర్లతో కాలం వెళ్ళబుచ్చారని అన్నారు రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న రాజకీయ సామాజిక పరిస్థితులను గమనంలోకి తీసుకొని రానున్న ఎన్నికల్లో పెద్ద ఎత్తున బిసి బడుగు బలహీన వర్గాలు తెలుగుదేశం పార్టీ వెంట నడిచి చంద్రబాబు నాయకత్వానికి మద్దతు పలికి మరో మారు రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చే విధంగా దీవించాలని అప్పుడే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి మరియు మాజీ ఎంపీలు శత్రుచర్ల వైరు చర్లలు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్నో అసంపూర్ణ పనులు మిగిలి ఉన్నాయని గత పదివేలుగా పాలన చేసిన ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధికి పనులు పూర్తికి తన అధికారాన్ని వినియోగించలేదని స్వార్థ ప్రయోజనాల కోసమే పని చేశారని ఇప్పటికే నియోజకవర్గ ప్రజలు అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్వాకం మూలంగా ఎంతో నష్టపోయారని గిరిజనులకు కనీసం మేలు జరగలేదని అడుగడుగునా బీసీ వర్గాలు అన్యాయానికి గురికాబడ్డాయని రాబోయే రోజుల్లో అధికార పార్టీని గద్దతించి తెలుగుదేశం పార్టీని గెలిపించాలన్న ఆలోచనలో ప్రజలు ఉన్నారని చివరిదాకా అదే పట్టుదలతో ముందుకు వెళ్లి తెలుగుదేశం పార్టీని గెలిపించి ప్రజల రాష్ట్ర అభివృద్ధిని నిలపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధిక సంఖ్య టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పార్టీ పెద్దలు బీసీ సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రగతి యూనిట్ ప్రారంభం

**పాలకొండ, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి అని మహిళలు కోసం అనేక సంక్షేమ పథకాలును ప్రవేశ పెట్టారని నగర పంచాయతీ వైస్ చైర్మన్ ఆర్. హనుమంతరావు అన్నారు. గురువారం పట్టణ ప్రగతి యూనిట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘ సభ్యులు ఆర్థికంగా ఎదగాలని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్



రెడ్డి కోరుకుంటున్నారు కాబట్టి ఈ ప్రగతి యూనిట్‌ను అందురు సద్వినియోగం చేసుకోవాలని తెలిపా రు లబ్ధిదారు సత్యవతి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి కి మెప్మా మిషన్ డైరెక్టర్ కి మరియు ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా పార్వతీపు రంకి, పాలకొండ గౌరవ శాసనసభ్యురాలు శ్రీమతి విశ్వసరా యి కళావతి కి మరియు గౌరవ శాసనమండలి సభ్యులు శ్రీ పాలవలస విక్రాంత్ బాబు కి మెప్మా సిటీ మిషన్ మేనేజర్ కృష్ణారావు మరియు సిబ్బందికి మహిళా సంఘ సభ్యులు ఈ అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## రేపు పిఎం విశ్వకర్మ పథకం పై అవగాహన సదస్సు

అనకాపల్లి, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ :ఈనెల మూడవ తేదీ శనివారం ఉదయం అనకాపల్లి వి వి రమణ రైతుభారతి ట్రస్ట్ లో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై సెమినార్-కమ్- అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌లో నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం కోఆర్డినేటర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఏ. శ్రీను తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ పథకంపై పథకం కోసం దరఖాస్తు చేసిన లబ్ధిదారులకు వారి కుల వృత్తులను బట్టి అందించే పరికరాల పై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేశారు.

### ఈ నెల 4న రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా

## ఉత్తరాంధ్ర జిల్లాల కార్యకర్తల సమావేశం

### ఆ పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు బొడ్డు కళ్యాణరావు వెల్లడి




విశాఖపట్నం: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఉత్తరాంధ్ర జిల్లాల కార్యకర్తల సమావేశం ఈ నెల 4న నగరంలో నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు బొడ్డు కళ్యాణరావు తెలిపారు. రామాటాకీస్ అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రముఖ న్యాయవాది పతివాడ వెంకట గిరిధర్ తో కలిసి మాట్లాడుతూ సదస్సు వివరాలను వెల్లడించారు.వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి దళిత బహుజన, మైనార్టీలను ఒక రాజకీయ వేదికపై సమీకరించడానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నిర్మించిన పార్టీ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అని పేర్కొన్నారు. దేశంలో అణగారిన వర్గాలకు చట్ట సభల్లో సముచిత స్థానం కల్పించే దిశగా ఆర్పీఐ కృషిచేస్తుందన్నారు.ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ నెల 4న ఉత్తరాంధ్ర జిల్లాల దళిత బహుజనుల, మైనార్టీల, ముఖ్య కార్యకర్తల బహిరంగ సదస్సు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. ఈ సదస్సులో జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొంటారన్నారు.అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఈ సభను విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు బి.గౌతమ్ బాబు,ఆర్. సరస్వతి, ఆచార్య ప్రసాద్,బీసీ నాయకులుహనుమంతు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు భీమిలి ఫుడ్బాల్ గ్రౌండ్‌లో రగిభీ ఛాంపియన్ పోటీలు ప్రారంభం




భీమునిపట్నం, ఫిబ్రవరి 01, మేజర్ న్యూస్ : స్థానిక ది సన్ స్కూల్ లో గురువారం రగ్బీ ఛాంపియన్ షిప్ పోటీలు పై స్థానిక విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథి గా విచ్చేసిన లలిత కుమార్ మాట్లాడుతూ స్థానిక ఫుడ్బాల్ గ్రౌండ్ లో మూడు రోజులు రగ్బ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏపీ 13 జిల్లా నుండి 312 మంది విద్యార్థులు పాల్గొంటారని, అండర్ 14 బాలురు, బాలికలు ప్రతి జిల్లా నుండి 12 ప్లస్ 12 , కోచ్, మేనేజర్ ఉంటారని తెలిపారు. మొత్తం గా 400 మంది విచ్చేస్తారని, అందరికీ సన్ స్కూల్ డైరెక్టర్ కె. శ్రీనివాస్ రావు మూడు రోజులు భోజనం సదుపాయం ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. మాజీ మంత్రి, భీమిలి ఏమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు (అవంతి ) ఈ టోర్నమెంట్ ను ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి బి.రామాంజనేయులు, నోబాల్ శ్యామ్, హాలీవుడ్ స్టార్ రాహుల్ గోస్ హాజరవుతారని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో రగ్బీ అసోసిషన్ కార్యదర్శి కిషోర్, కోశాధికారి అరుణ్ కుమార్, కైతపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధి పై జగనన్న సంతకం చెరగని ముద్ర



భీమునిపట్నం, ఫిబ్రవరి 01, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 4వ విడత ఆసరా కార్యక్రమం 2వ వార్డు లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బాగంగా అవంతి మహిళా అక్కాచెల్లెళ్ళు మధ్యకు వెళ్ళి వారికి అభివాదం చేస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో బాగంగా 2వ వార్డు ఆదర్శనగర్ 1 కుమ్మరి వీది యన్టీఆర్ పార్కు నుండి అంకితా ప్యాషన్ వరుకూ మరియు పరిసర ప్రాంతాల నందు సిసి రోడ్లు మరియు సిసి కాలువలు నిర్మాణం - ఆదర్శనగర్ 2 గొల్లవీది పరిసర ప్రాంతాల నందు సిసి రోడ్లు మరియు కాలువలు నిర్మాణం కై అంచనా విలువ రూ.33,35 లక్షలు రూ నిధులతో అభివృద్ధి పనులు కు అవంతి చేతులు మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది.అనంతరం అవంతి మహళా అక్కాచెల్లెళ్ళు తో మాట్లాడుతూ మహిళా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని,దేశంలో అన్ని రాష్ట్రాలు మన రాష్ట్రం వైపు చూసేలా జగనన్న పాలన అందిస్తున్నారు అని, నిజమైన మహిళా సాధికారత మేము చేస్తాము అంటూ మాటలు వరుకూ చెప్పటం వరుకూ గత ప్రభుత్వాలు పరిమితం అయితే జగనన్న మాత్రం ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్ని అవరోధనలు వచ్చినా నూటికి నూరు శాతం పలు పథకాలు అమలు చేసి మహిళా సాధికారత చేతల్లో చేసి చూపారని,మహిళా పుట్టిన ఇంటికైనా మెట్టిన ఇంటి కైనా వెలుగు మహిళలు బాగుంటేనే ఇళ్ళు సమాజం బాగుంటుంది అని, మహిళలు బాగుంటేనే రాష్ట్రం కూడా బాగుంటుంది అని నమ్మే గొప్ప నాయకుడు జగనన్న అని,సమాజంలో ఆడవాళ్లంటే వివక్ష చాలా ఉంది దానిని రూపు మాపి వారికంటూ గౌరవం సముచిత స్థానం కల్పించారని,జగనన్న ప్రవేశ పెట్టిన ప్రతీ పథకం ప్రజలకు ఎంతో ఉపయోగకరం గా ఉన్నాయని వాటితో మేము చాలా లబ్ది పొందుతున్నామని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పర్యటన కు నేను వెళ్ళినప్పుడు చెప్పడం జరిగింది అని,వైసిపి %జజ%ప్రభుత్వం లో ప్రతీ ఇంటిలో ఏదో ఒక పథకం అందిన వారు ఉన్నారని,ప్రజలు మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్న జగనన్న వారి మనసుల్లో ఉన్నాడని,ఆయన మళ్ళీ ముఖ్యమంత్రి గా గెలిస్తేనే మీ అందరికి ఇప్పుడు అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతాయని మీరు ఎలాంటి పొరపాటు చేసినా నష్టం మీతో పాటు మీ ఇంటిళ్ళపాది కి ఉంటుంది కనుక ఇది మరువకండా ఇదే భీమిలి నియోజకవర్గంలో రెండు మార్లు మీ దీవెనలతో గెలిపించారు. మూడోసారి కూడా మీరు నా పక్షాన నిలిచి ఫ్యాన్ గుర్తు పై ఓటేసి నన్ను గెలిపించాలని కోరతూ పిలుపునిచ్చారు.అనంతరం 2వ వార్డు లో 4వ విడత ఆసరా పథకం ద్వారా 8,00,98,317 రూ లబ్ది చెక్కును అవంతి గారి చేతులు మీదుగా మహిళలకు అందివ్వడం జరిగింది. లిఅనంతరం ఆసరా మహిళా అక్కాచెల్లెళ్ళు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాబిషేకం చేసి జై జగన్ జై అవంతి అంటూ నినాదాలతో హోరెత్తించి మళ్ళీ జగనన్నే రావాలి మా బ్రతుకులు మారాలి అంటూ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం డ్వాక్రా మహిళలు జగనన్న నవ రత్నాలు తో కూడిన ముగ్గు ను అవంతి తిలకించి 3000 వేలు మంది మహిళా అక్కాచెల్లెళ్ళు కోసం అవంతి ఏర్పాటు చేసిన ఆత్మీయ విందును ఆయన మొదటి నుంచి చివరి వరకు ఉండి వడ్డన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, 2వ వార్డు వైసిపి శ్రేణులు, సచివాలయం కన్వీనర్ లు, గృహ సారథులు,కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ ఆసరా సంబరాలు

అక్కయ్యపాలెం,ఫిబ్రవరి 1 మేజర్‌న్యూస్:వైఎస్సార్ ఆసరా ద్వారా డ్వాక్రా మహిళల ఖాతాలో వరసగా 4వ ఏడాది నగదు జమ చేసిన సందర్భంగా వైఎస్ఆర్ ఆసరా లబ్దిదారులతో గురువారం కైలాసపురం డి.ఎల్.బి గ్రౌండ్లో ఆసర సంబరాలు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆధ్వర్యంలో జరిగాయి.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిదిగా నగర మేయర్ హరివెంకటకుమారి పాల్గొన్నారు.ముందుగా స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సంద్భంగా కె కె రాజు మాట్లాడుతూ ప్రతి అక్క చెల్లమ్మ కళ్ళల్లో సంతోషాలు నింపడమే ధ్యేయంగా వారికి ఆర్థిక స్వావలంబన కలిగించి ఆకుటుంబానికి వెన్నుదన్నుగా ఉండాలని సదుద్దేశంతో మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆసరా పథకం ద్వారా ప్రతి లబ్దిదారుని అకౌంట్ లో నేరుగా నగదు జమ అయ్యే విధముగా చేసి ఇచ్చిన మాటకు కట్టుబడిన మన ముఖ్యమంత్రి గారికి మనమందరం ఋణపడి వుంటామని అన్నారు.కావున వచ్చే ఎన్నికల్లో మన ముఖ్యమంత్రి వర్యులు గౌ శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారు మరల ముఖ్యమంత్రి అయ్యేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మండల పార్టీ అధ్యక్షులు కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్,మండల పార్టీ అధ్యక్షులు బాణాల



శ్రీనివాసరావు,డిప్యూటీ ఫ్లోర్ లీడర్,మండల పార్టీ అధ్యక్షులు అల్లు శంకరరావు,స్టాండింగ్ కమిటీ సభ్యులు చల్లా రజిని,కంటిపాము కామేశ్వరి,జోనల్ కమిషనర్లు ఆర్.జి.వి క్రిష్ణ,విజయ లక్ష్మీ, పాపునాయుడు పద్మావతి, దుర్గాప్రసాద్,కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,సాడి పద్మారెడ్డి,సారిపిల్లి గోవింద్,ఆళ్ల లీలావతిశ్రీనివాసరావు,పి.ఉషశ్రీ,వావిలపల్లి ప్రసాద్,రెయ్యి వెంకటరమణ,కె.వి.యన్ శశికళ,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,రాష్ట్ర



నాయకులు పేడాడ రమణికుమారి,కిరణ్ రాజు,అంబటి శైలేష్,పార్టీ మండల అధ్యక్షులు జి.వి రమణి,కృష్ణారావు మాస్టర్,జిల్లా నాయకులు ఆళ్ల శివగణేష్,కె.వి బాబా,బి.రాధ,వార్డు ఇంచార్జ్లు నీలి రవి,పైడి రమణ,దుప్పలపూడి శ్రీనివాస్,సీనియర్ నాయకులు,డైరెక్టర్లు,అనుబంధ సంఘాల అధ్యక్షులుసభ్యులు మండల కన్వీనర్లు,సచివాలయం కన్వీనర్లు,గృహ సారథులు, లు,కార్యకర్తలు, మహిళలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## క్రీడా స్ఫూర్తికి నిలయంగా షోటోకాన్ కరాటే అసోసియేషన్..!

భీమునిపట్నం,ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్...టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు...కరాటే,షాడో, కుంగ్ ఫూ వంటి క్రీడలు నేర్చుకోవడం ద్వారా యువత మానసిక ఉల్లాసానికి వ్యక్తిగత భద్రతకు ఉద్యోగ అవకాశాలకు నాంది పలుకుతాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు.అసోసియేషన్ ఆఫ్ షాడో వారియర్స్ షోటోకాన్ కరాటే అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో చీఫ్ కోచ్ ఎమ్.వెంకటరమణ యాదవ్ సౌజన్యంతో గత 30 ఏళ్లుగా ఎంతోమంది విద్యార్థులను ఆణిముత్యాలుగా తీర్చిదిద్దారని గంటా నూకరాజు అన్నారు.కరాటేలో అత్యున్నత నైపుణ్యం సంపాదించిన విద్యార్థులకు ఎల్లో, గ్రీన్, బ్లాక్ బెల్ట్ లను ప్రధానం చేశారు.ఈ అసోసియేషన్ నుండి హాజరైన విద్యార్థులు ఎక్కువ ప్రతిభ కనబర్చారని చెప్పారు.ఈ అభినందనసభకు ముఖ్య అతిధిగా హాజరై ఆయన మాట్లాడుతూ... గత 30 ఏళ్లుగా ఎంతోమంది విద్యార్థులకు శిక్షణ ఇస్తూ,విశిష్ట సేవలు అందిస్తూ, ఎంతోమంది యువతకు కరాటే, షాడో లో నైపుణ్యం అందిస్తున్న వెంకటరమణ యాదవ్ సేవలు మరువలేనివని కొనియాడారు.ఇలాంటి శిక్షణ ద్వారా పిల్లలు మానసిక వత్తిడికి లోను కాకుండా ఏకాగ్రతతో చేసే పనిపై దృష్టి పెడతారని చెప్పారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ కల్పనకు మెరుగైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. నాకు క్రీడలు అంటే చాలా ఇష్టమని చెప్పారు.చిన్నవయస్సు నుండే జిమ్ కి వెళ్లానని గుర్తుచేశారు.బాడీబిల్డర్,బాక్సింగ్ లో స్టేట్ చాంపియన్ గా,పవర్ లిఫ్టింగ్ లో



జాతీయ స్థాయిలో రన్నర్ గా గెలిచానని అన్నారు.మీ గురువు ఎమ్.వెంకటరమణ యాదవ్ అందిస్తున్న సేవలు సద్వినియోగం చేసుకొని,ఉజ్వల భవిష్యత్తుకు శ్రీకారం చుట్టాలని కోరారు. మీకు మీ ఊరుకి తల్లిదండ్రులకు మంచి గౌరవాన్ని తీసుకుని రావాలని మీకు ఎటువంటి సహాయ సహకారాలు కావలన్న అనుక్షణం ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోచ్ లు ఉమ్మిడి నర్సింగరావు, సరవకోట శ్రీను, మరియు స్థానిక వైద్యులు డా. ముమ్మిడిశెట్టి ఆదిత్య, స్థానిక నాయకులు కొక్కిరి అప్పన్న పాల్గొన్నారు

## ఎన్నికల సమయంలో డిఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం




విశాఖపట్నం, ఫిబ్రవరి 1 మేజర్‌న్యూస్:జగన్ రెడ్డి ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు అన్నారు గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంకో మూడు వారాల్లో ఎలక్షన్ షెడ్యూల్ నోటిఫికేషన్ వస్తున్న సమయంలో డిఎస్సీ అని చెప్పి నిరుద్యోగులు మోసం చేస్తున్నారు అని అన్నారు మెగా డీఎస్సీ ఇస్తామని చెప్పి దాగా చేశారు నిరుద్యోగలను మోసం చేసే రీతిలో 6,100 ఉద్యోగాలు భర్తీ చేస్తామని మంత్రి మండలి నిర్ణయించింది అని చెప్పడం ఎంతవరకు న్యాయం అని ప్రశ్నించారు 2019 సాధారణ ఎన్నికలకు వెళ్లే ముందు రాష్ట్రంలో 2 లక్షల 30 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి ఉపాధ్యాయులు పోస్టులు అయితే 23 వేలు పైగా ఖాళీగా ఉన్నాయికేవలం 6,100 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారుఅంటే మిగతా ఉపాద్యాయులు ఉద్యోగాలు ఏమయ్యాయి117 జీఓ తీసుకురావడం వల్ల తెలుగు మీడియం పాఠశాల పూర్తిగా రద్దు చేశారు ప్రాథమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలలో విలీనం చేసి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు అన్నీ కూడా రద్దు చేశారుఉపాధ్యాయ ఉద్యోగాల్లో అప్రంటీస్ షిప్ తీసుకురావాలని చూస్తున్నారు అని చెప్పారు రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్తు రంగంలో ఏఈ, ఏ ఈ ఈ పోస్టులు 1230 వరకూ వున్నాయి. ఒక్కో ఏఈ కి 3 నుంచి 4 మండలాలు అప్పగించి పని భారం పెంచారు అని అన్నారు ఒక సర్వేలో 16 , 18 సంవత్సరాల వయసు కలిగిన పిల్లల్లో మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో సర్వే చేస్తే కనీసం రెండో తరగతి చదువుకునే పిల్లవాడుకున్న జ్ఞానం కూడా లేదని పేర్కొంది అని తెలిపారు చంద్రబాబు హయాంలో ఐదు సంవత్సరాల కాలంలో 18 వేల టీచరు పోస్టులు నారా చంద్రబాబు నాయుడు భర్తీ చేశారు వైసిపి హయాం లో పట్టభద్రుల నిరుద్యోగిత పెరిగిపోయిందిఏపి లొ ఓట్ల తొలగిస్తున్నారు సిపిఎస్ రద్దు ఏమైంది రైల్వేజోన్ కు భూమి కూడా ఇవ్వలేదని చెప్పారు లమద్యం నిషేధిస్తామన్నారు ఏమైంది నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలను కూడా దిక్కరించి రుషికొండకు గుండు కొట్టించారు భీమిలిలో సిద్ధం సభ నిర్వహించి చారిత్రాత్మక తప్పిదం చేసారని పేర్కొన్నారు

## పద్మనాభం మండలంలో రబీ సీజను పంటలకు యూరియా కొరత

### రైతులను పట్టించుకోని వ్యవసాయ అధికారలు
### రైతు భరోసా కేంద్రాలలో కానరాని యూరియా
### యూరియా కోసం పట్టణాలకు వెలుతున్న రైతులు

పద్మనాభం,ఫిబ్రవరి1,మేజర్ న్యూస్: మండలంలో పలు గ్రామాలలో ప్రస్తుత రబీసీజనులో వేసిన పలు రాకాల పంటలకు యూరియా కొరత ఏర్పడింది. దీంతో రైతుల యూరియా కోసం నానా అవస్థలు పడుతున్నారు. రబీ సీజనులో వరి, చోడి, మొక్కజొన్న పంటలతో పలు రకాల కాయగూరల పంటలు రైతులు వేసారు. వీటికి ప్రస్తుతం యూరియా వెయ్యాలి. లేదంటే పొట్టదశకు చేరనున్న మొక్కజొన్న, చోడి, వరి పంటలు దెబ్బతినే అవకాశం ఉందని రైతులు ఆంధోళన చెందుతున్నారు. గత పదిహేను రోజుల నుండి రైతులు యూరియా కోసం ఎదురుచూస్తున్నారు. వీరికోసం భీమిలి ఎమ్మెల్యే అవంతి ఎందుకు పట్టించుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు. అయితే రైతు భరోసా కేంద్రాలలో యూరియా లేకపోవడంతో రైతులు పట్టణాలకు వెల్లవలసి వస్తుంది. అయితే రెడ్డిపల్లిలో ప్రైవేటు వ్యాపారి వద్ద ఉన్న యూరియా ఆధారకార్డు ప్రకారం ఒక బస్తా యూరియా మాత్రమే ఇవ్వడంతో మిగిలిన పంటలకు వెయ్యలేని పరిస్తితులు నెలకొన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత పదిహేను రోజులు నుండి



యూరియా కోసం రైతులు వెదుకులాడినా వ్యవసాయ అధికారులు మాత్రం పట్టించుకోలేదు.రబీసీజను పంటలపై అధికారులు ఎందుకు దృష్టి పెట్టలేదని రైతులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. గ్రామ సచివాలయ వ్యవసాయ సిబ్బంది, మండల అధికారులు యూరియా ఊసెత్తలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి రబీ సీజను పంటలకు యూరియాను అందుబాటులోకి తీసుకురావాలని రైతులు కోరారు

## విశాఖ వాసి క్రికెటర్ భరత్ ను సన్మానించిన సిటీ పోలీస్ కమిషనర్ ఏసీఏవీడీసీఏ బృందం



మధువాడ, ఫిబ్రవరి 1 మేజర్‌న్యూస్:శుక్రవారం నుంచి విశాఖపట్నంలో ఐదు రోజుల పాటు జరగనున్న భారత్%--%ఇంగ్లాండ్ మధ్య రెండో టెస్టు మ్యాచ్ కు కేఎస్ భరత్ తన సొంత గడ్డ విశాఖ గ్రౌండ్‌లో తొలిసారిగా భారత్ తరపున ఆడుతున్నందున ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ తరపున గురువారం డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ%--%వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కేఎస్ భరత్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన సిటీ పోలీస్ కమిషనర్ రవిశంకర్ మాట్లాడుతూ.. విశాఖలోనే పుట్టి, పెరిగి ఇక్కడే నిర్వహిస్తున్న టెస్టు మ్యాచ్‌లో భారత్ తరపున ఆడటం గర్వించదగ్గ విషయం అన్నారు. పట్టుదలతో భరత్ అంతర్జాతీయ స్థాయికి ఎదిగారని మెచ్చుకున్నారు. దేశం తరపున ఆడే స్థాయికి ఎదిగారంటే ఆయనకు కోచ్ కృష్ణారావు తో పాటు తల్లిదండ్రులు అందించిన సహకారం కారణంగానే ఈ అవకాశం దక్కిందన్నారు. ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్. గోపినాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. బ్యాటింగ్, వికెట్ కీపింగ్‌లో తన ప్రతిభ, కృషి, పట్టుదల ఉండటం వల్లే భరత్ విజయాల మెట్లు ఎక్కారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 58 రంజీ మ్యాచ్‌లు ఆడి, 3521 పరుగులు 6 సెంచరీలు, 23 అర్ధసెంచరీలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ కోశాధికారి ఎ.వి.చలం, సీఈవో డా. యం.వి.శివారెడ్డి, కోచ్ క్రిష్ణారావు, అపెక్స్ కౌన్సిల్ మెంబర్ ఎన్.గీత, వీడీసీఏ కార్యదర్శి కె.పార్థసారథి, సీఎఫ్ఓ ఎం.నవీన్ కుమార్, గేమ్ డెవలప్‌మెంట్, ఆపరేషన్స్ జనరల్ మేనేజర్లు యం.ఎస్.కుమార్, ఎస్.ఎం.ఎన్.రోహిత్, కేఎస్ భరత్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన సదస్సు

గాజువాక ,ఫిబ్రవరి 1 మేజర్‌న్యూస్:పెదగంట్యాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పై అవగాహన సదస్సుని నిర్వహించారు.ట్రాఫిక్ జోన్-2 ఉత్తర్వులు మేరకు హార్బర్ ట్రాఫిక్ సర్కిల్ సి.ఐ ఎస్.షణ్ముఖరావు ఆధ్వర్యంలో న్యూ పోర్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధి చైతన్య కాలేజ్, న్యూ ఐ.టి.ఐ కాలేజీల విద్యార్థులకు సుప్ర వాహనం ద్వారా కాలేజీ విద్యార్థులకు, టీచర్స్ కు విశాఖపట్నం సిటీలో ముఖ్య కూడలిలో జరిగిన యాక్సిడెంట్ వీడియోలు ప్రదర్శింపజేసి ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు. ప్రమాదాలకు గల కారణాలను వివరించి ప్రమాదాలు జరగకుండా ఉండటానికి మరియు సురక్షిత ప్రయాణం చేయడానికి ఏ ఎటువంటి ట్రాఫిక్ నియమాలు పాటించాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై పెద్దాడ రాజు, ఎస్సైలు, కానిస్టేబుల్స్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆనందపురం మండల ఎంపీడీవోగా అప్పలనాయుడు



ఆనందపురం,ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్: ఆనందపురం మండల పరిషత్ అధి కారిగా ఎన్.అప్పలనాయుడు గురువారం గురువారం బాధ్యతలు చేపట్టారు ప్రభుత్వ ఆదేశాలనుసారం విజయనగరం జిల్లా, భోగాపురం లో ఇదివరకు ఎంపీడీవో గా పనిచేసి కమిషనర్ ఆదేశాల మేరకు బదిలీపై ఆనందపురం వచ్చామని తెలిపారు. ఈ సందర్భంగా మండల అధికారి మాట్లాడుతూ మండల పరిధిలో సమస్యలను పరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలిపారు

## పోలింగ్ కేంద్రాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున



విశాఖపట్నం, ఫిబ్రవరి 1 మేజర్‌న్యూస్: జిల్లాలోని పోలింగ్ కేంద్రాల్లో మెరుగైన సౌకర్యాలు ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున అధికారులను ఆదేశించారు. గురువారం రాబోవు సాధారణ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లపై ఆయన ఛాంబరులో సమీక్షా సమావేశాన్ని సంబంధిత అధికారులతో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో సాధారణ ఎన్నికలు రాబోతున్నాయని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు సిద్ధం చేయాల్సి ఉందన్నారు. ముఖ్యంగా పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు ఉండేలా అధికారులు దృష్టి సారించాలని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎటువంటి లోటుపాట్లు ఉన్నా, వాటిని తమ దృష్టికి తీసుకు రావాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మెరుగైన సౌకర్యాలు ఉండేలా అధికారులు చూడాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూపోర్ట్ సిఐగా దాలిబాబు బాధ్యతలు స్వీకరణ



గాజువాక,ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ :పెదగంట్యాడ న్యూపోర్ట్ పోలీస్ స్టేషన్ సీఐ గా జి. దాలిబాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో దాలిబాబు గాజువాక ఎస్సైగా పనిచేసి సిఐగా పదోన్నతి పొంది వివిధ స్టేషనులతో పాటుగా శ్రీకాకుళం లో విధులు నిర్వహించారు. ఎన్నికల బదిలీల నేపథ్యంలో న్యూపోర్ట్ సీఐ గా బదిలీ అయ్యారు. గురువారం నాడు న్యూపోర్ట్ సీఐగా బాధ్యతలు స్వీకరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదగంట్యాడలో శాంతి భద్రతలకు కృషి చేస్తానన్నారు. ఇప్పటివరకు న్యూ పోర్ట్ సీఐ గా పనిచేసిన ఎర్రంనాయుడును దువ్వాడ పోలీస్ స్టేషన్ సీఐ గా బదిలీ అయ్యారు. న్యూ పోర్ట్ సిఐ గా బాధ్యతలు స్వీకరించిన దాలి బాబును ఎస్సైలు, స్టేషన్ సిబ్బంది పలువురు నాయకులు కలిసి అభినందించారు.

## ఘనంగా బోని శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

### - అనాధ ఆశ్రమ విద్యార్థులకు పళ్ళు, బిస్కెట్స్ పంపిణీ



ఆరిలోవ , జనవరి 1,( మేజర్ న్యూస్ ) ఆరిలోవ శ్రీకాంత్ నగర్ ప్రాంతానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు, మండల యువజన అధ్యక్షులు బోని శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు గురువారం ఆరిలోవలో గల అమ్మానాన్న వెల్ఫేర్ అసోసియేషన్ నైట్ సెలెక్టర్, ఇందిరాగాంధీ నగర్ అనాధ ఆశ్రమంలో పిల్లల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తన సతీమణితో కలిసి పిల్లలకు పళ్లు, బిస్కెట్స్ పంపిణీ చేశారు. ప్రతి ఏడాది నా పుట్టినరోజున అనాధ ఆశ్రమంలో జరుపుకోవడం ఎంతో సంతోషిదాయకమిని బోని అన్నారు. ఆయనతోపాటు తన బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.

## 26,000 విలువైన గొర్రెల దొంగతనం



ఆనందపురం,ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్:ఈమధ్య కాలంలో దొంగలు చెలరేగిపోతున్నారు గొర్రెలు ను కూడా దొంగతనం చేస్తున్నారు . వివరాల్లోకెళ్తే,ఆనందపురం మండలం పరిధిలో ఉన్న బోని రోడ్ చందక వెంకటరమణ కు చెందినటువంటి 2 గొర్రెపోతులను గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి వేళ ఒక కారు, ఒక బైక్ పై వచ్చి, దొంగిలించారు. గదిలో పెట్టి తాళం వేసినప్పటికీ కూడా దొంగలు తాలాన్ని పగలగొట్టి 2 గొర్రెలను ఎత్తుకుపోయారు. ఈ విషయంపై ఆనందపురం పోలీస్ స్టేషన్లో వెంకట వెంకటరమణ ఫిర్యాదు చేశారు. దగ్గర్లో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించి వివరాలు సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

